

KADILIMCHE VAARTHA Telugu daily


కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లా. అన్నమయ్య జిల్లా : సంపుటి : 11 సంచిక : 296 సోమవారం 26 అక్టోబర్ 2026 పేజీలు 8 వెల : 05

Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar



దిల్లీలో ఎయిర్ క్వాలిటీ డౌన్

- ఉక్కిరిబిక్కిరవుతున్న ప్రజలు
- నిపుణుల హెచ్చరికలు
- శీతాకాలం సమీపించిన వేళ, దిల్లీలో మరోసారి కాలుష్యం కోరలు చాస్తోంది
- వాయు నాణ్యత తగ్గిపోయి హానికరగాలులతో దేశ రాజధాని ఉక్కిరిబిక్కిరవుతోంది.
- ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులపై ఇది తీవ్ర ప్రభావం

ఏపీకి 'అర్ణబ్' తుపాను ముప్పు

- ఏపీ వైపు దూసుకొస్తున్న 'అర్ణబ్'..
- అధికారులను అప్రమత్తం చేసిన చంద్రబాబు
- అక్టోబర్ 28న బాపట్ల-విశాఖ మధ్య తీరం దాటే అవకాశం
- తీరం దాటే సమయంలో గంటకు 140 కి.మీ వేగంతో పెనుగాలులు
- భారీ వర్ష సూచనతో అప్రమత్తమైన ప్రభుత్వం, రంగంలోకి ఎన్డీఆర్ఎఫ్ బృందాలు
- తుఫాను సన్నద్ధతపై సీఎం చంద్రబాబు ఉన్నత స్థాయి సమీక్ష



అమరావతి

బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం 'అర్ణబ్' తుపానుగా బలపడుతున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదివారం ఉన్నతాధికారులతో అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో చేపట్టాల్సిన ముందస్తు చర్యలు, సహాయక కార్యక్రమాలపై ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, డీజీపీ హరీశ్ గుప్తా, వివిధ జిల్లాల కలెక్టర్లు, ఆర్టీజీ అధికారులతో పాటు వ్యవసాయ, విద్యుత్, ఇరిగేషన్, హోం, వైద్యారోగ్య, పౌరసరఫరాలు, పురపాలక, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ, పక్కా ప్రణాళికతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సీఎం స్పష్టం చేశారు. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం, ప్రస్తుతం విశాఖపట్నానికి తూర్పు ఆగ్నేయంగా 850 కిలోమీటర్లు, కాకినాడకు 930 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉన్న వాయుగుండం వేగంగా -

మిగతా3లో

సరకు రవాణాలో ఏపీ పోర్టులకు దేశంలో 2వ స్థానం

- 2024-25తో పోలిస్తే 12% వృద్ధి
- దేశంలో నాన్-మేజర్ పోర్టుల సరకు రవాణా సామర్థ్యంలో మొదటి స్థానంలో గుజరాత్
- ఏపీ రెండో స్థానంలో ఉంది. 2024-25తో పోలిస్తే ఇది సుమారు 12% ఎక్కువ.
- విశాఖపట్నం పోర్టు నుంచి 2025-26లో 91.17 ఎంఎంటీల సరకు రవాణా జరగ్గా, గత ఆర్థిక సంవత్సరంలో అది 82.62 ఎంఎంటీలుగా ఉంది.



అమరావతి

రాష్ట్రంలోని పోర్టుల ద్వారా 2025-26లో సుమారు 210 మిలియన్ మెట్రిక్ టన్నుల (వీమీ) సరకు రవాణా జరిగింది. 2024-25తో పోలిస్తే ఇది సుమారు 12 శాతం ఎక్కువ. దేశంలో నాన్- మేజర్ పోర్టుల సరకు రవాణా సామర్థ్యంలో గుజరాత్ మొదటి స్థానంలో నిలవగా, ఏపీ రెండో స్థానంలో ఉంది. ఈ వివరాలను కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ 'డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ కమర్షియల్ ఇంటెలిజెన్స్ అండ్ స్టాటిస్టిక్స్-డీజీసీఐఎస్' తాజాగా వెల్లడించింది. విశాఖపట్నంలోని -

మిగతా3లో




ఉగ్రవాదం ప్రపంచ శాంతికి ప్రాణాంతకమైన ముప్పు

- ఉగ్రవాదాన్ని రాజకీయ సాధనంగా ఉపయోగించడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు
- ప్రపంచ దేశాలు దృఢ సంకల్పంతో ఏకమై దీనిని ఎదిరించాలని పిలుపు
- విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్

ఆర్థిక వ్యవస్థలపై దాడులే ఆధునిక యుద్ధాలు

- బ్యాంకింగ్ రంగానికి సైబర్ ముప్పు
- రూ.169 కోట్లతో ఏర్పాటు చేసిన ఈ సదుపాయాలు ఒడిశాతోపాటు దేశవ్యాప్తంగా ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తాయి
- భారత బ్యాంకింగ్ వ్యవస్థను సైబర్ ఉగ్రవాదుల నుంచి కాపాడుకోవాల్సిన అవసరం ఉంది
- 'నేడు యుద్ధాలు కేవలం ఆయుధాలతో మాత్రమే జరగవని మనందరికీ తెలుసు
- ఒక దేశ ఆర్థిక వ్యవస్థపై దాడులు చేయడం ద్వారా కూడా ఆ దేశాన్ని బలహీనపరచవచ్చు
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ



పోలింగ్‌కు ముందే కూటమి సత్తా

- పలు మున్సిపాలిటీలు ఏకగ్రీవం
- పురపాలికల్లో పోలింగ్‌కు ముందే కూటమి సత్తా చాటింది
- పలు మున్సిపాలిటీల్లో కూటమి అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.
- టీడీపీ 47, బీజేపీ 2, జనసేన ఒక డివిజన్‌లో ఏకగ్రీవమయ్యాయి
- మేయర్ సహా 16 డివిజన్లకు ఎన్నికలు జరగనున్నాయి.



అమరావతి

రాష్ట్రంలో పురపోరులో పోలింగ్‌కు ముందే కూటమి సత్తా చాటింది. పలు మున్సిపాలిటీల్లో కూటమి అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యా రు. ఈ మేరకు ఏకగ్రీవమైన అభ్యర్థులు ఎన్నికల రిటర్నింగ్ అధికారుల నుంచి డిక్లరేషన్ అందుకున్నారు. వైఎస్సార్ కడప జిల్లా ప్రొద్దుటూరు మున్సిపాలిటీని టీడీపీకి కైవసం చేసుకుంది. మున్సిపల్ చైర్మన్‌గా నంద్యాల రాఘవరెడ్డితో పాటు తెలుగుదేశానికి చెందిన 52 మంది కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వారందరికీ మున్సిపల్ కార్యాలయంలో డిక్లరేషన్లు ఇచ్చారు. ప్రొద్దుటూరు మున్సిపాలిటీ అభివృద్ధి కోసం -

మిగతా3లో



మోదీపై ఖర్గే వివాదాస్పద వ్యాఖ్యలు

- చెలరేగిన రాజకీయ దుమారం
- దేశవ్యాప్తంగా నిరసనలకు బీజేపీ సిద్ధం!
- ప్రధాని మోదీకి, దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని బీజేపీ డిమాండ్
- ప్రభుత్వం ప్రజాస్వామ్య సూత్రాల్ని ఉల్లంఘిస్తోంది
- సర్ ప్రక్రియ ద్వారా ఎన్నికల్ని ప్రభావితం చేస్తోంది
- ఓ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ తండ్రిని ప్రస్తావిస్తూ ఖర్గే చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీయగా

ఆంధ్రప్రదేశ్‌పైకి దూసుకొస్తున్న అర్ణబ్ ముప్పు

- ఏపీకి అతి తీవ్ర తుపాను ముప్పు..
- 8 జిల్లాల్లో హై అలర్ట్
- అక్టోబర్ 28న విశాఖ-బాపట్ల మధ్య తీరం దాటే అవకాశం
- బాపట్ల నుంచి విజయనగరం వరకు 8 జిల్లాలపై తీవ్ర ప్రభావం
- గంటకు 140 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీచే సూచన
- ప్రభావిత ప్రాంతాల ప్రజల తరలింపునకు ప్రభుత్వ ఏర్పాట్లు



అమరావతి

ఆంధ్రప్రదేశ్‌కు తుపాను గండం పొంచి ఉంది. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయు గుండం బలపడి, అతి తీవ్ర తుపానుగా మారి రాష్ట్రంపై పంజా విసరనుందని వాతావరణ సంస్థల నివేదికలు చెబుతున్నాయి. ఈ తుపానుకు 'అర్ణబ్' (సముద్రం) అని నామకరణం చేశారు. ప్రభావం ముఖ్యంగా బాపట్ల నుంచి విజయనగరం వరకు ఉన్న 8 తీరప్రాంత జిల్లాలపై అధికంగా ఉంటుందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరిం చింది. అక్టోబర్ 28న మధ్యాహ్నం సమయం లో విశాఖపట్నం-బాపట్ల మధ్య తీరం దాటే అవకాశం ఉందని, ఆ -

మిగతా3లో

ఏపీకి 'అర్ణబ్' తుపాను ముప్పు

-మొదటిపేజీ తరువాయి

బలపడుతోంది. ఇది అక్టోబర్ 26 ఉదయానికి తుపానుగా, అదే రోజు రాత్రికి తీవ్ర తుపానుగా, 27వ తేదీ నాటికి అతి తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అక్టోబర్ 28న ఉదయం నుంచి మధ్యాహ్నం లోగా బాపట్ల--విశాఖపట్నం మధ్య తీరం దాటవచ్చని అంచనా వేస్తున్నారు. ప్రస్తుత అంచనాల ప్రకారం కోనసీమ-యానాం-కాకినాడ తీర ప్రాంతంలో తీరం దాటే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. తుపాను తీరం దాటే సమయంలో గంటకు 115 నుంచి 125 కిలోమీటర్ల వేగంతో పెనుగాలులు వీస్తాయని, కొన్ని సందర్భాల్లో గాలి వేగం గంటకు 140 కిలోమీటర్ల వరకు చేరవచ్చని హెచ్చరించారు.

భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు

తుఫాను ప్రభావంతో అక్టోబర్ 27, 28 తేదీల్లో ఉత్తరాంధ్ర, మధ్య కోస్తా జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని, కొన్ని చోట్ల అత్యంత భారీ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ముఖ్యంగా కాకినాడ, అనకాపల్లి, విశాఖపట్నం, కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాలపై గాలులు, వర్షాల ప్రభావం తీవ్రంగా ఉంటుందని అంచనా వేశారు. అనకాపల్లి జిల్లాలో అత్యధికంగా సగటున 292.55 మి.మీ., అల్లూరి సీతారామరాజు జిల్లాలో 281.17 మి.మీ., విశాఖపట్నంలో 253.87 మి.మీ., శ్రీకాకుళంలో 249.18 మి.మీ. వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. రాష్ట్రవ్యాప్తంగా ఐదు రోజుల సగటు వర్షపాతం 95 మి.మీ.గా ఉంటుందని అంచనా వేశారు.

చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష

సమీక్ష సందర్భంగా సీఎం చంద్రబాబు పలు కీలక ఆదేశాలు



జారీ చేశారు. సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్యకారుల బోట్లన్నీ వెంటనే తీరానికి తిరిగి వచ్చేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సహాయక చర్యల కోసం రాష్ట్రంలో 10 ఎన్‌డీఆర్‌ఎఫ్, 11 ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచినట్లు అధికారులు తెలిపారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, పునరావాస కేంద్రాల్లో ఆహారం, తాగునీరు, వైద్య సదుపాయాలు ఏర్పాటు చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. విద్యుత్ పునరుద్ధరణకు అవసరమైన సామగ్రితో బృందాలను సిద్ధంగా ఉంచాలన్నారు. భారీ వర్షాల వల్ల వచ్చే వరద నీటిని రిజర్వా యర్లలోకి మళ్లించి, నీటిని నిల్వ చేసేందుకు ప్రణాళి కలు సిద్ధం చేయాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. తుపా ను తీవ్రత దృష్ట్యా ప్రజలు, అధికారులు అత్యంత అప్రమ త్తంగా ఉండాలని, సముద్రం అల్లకల్లోలంగా ఉంటున్నందున ఎవరూ వేటకు వెళ్లవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.

లోకల్ బాడీ ఎన్నికల్లో పతాక స్థాయికి ఘర్షణలు

కర్నూలు : ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా చోటుచేసుకుంటున్న పరిణామాలు రాష్ట్ర రాజకీయాలపై కొత్త ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. ప్రజాస్వామ్య ప్రక్రియలో కీలకమైన నామినేషన్ల దశలోనే అభ్యర్థులను అడ్డుకోవడం, పత్రాలను బలవంతంగా లాక్కొని చించేయడం, పరస్పరం దాడులకు దిగడం వంటి ఘటనలు కలవరపెడుతున్నాయి. అధికార తెలుగుదేశం పార్టీ, ప్రతిపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు ఒకరిపై మరొకరు ఆరోపణలు చేసుకుంటుండటంతో అసలు తప్పు ఎవరిదన్నది తేల్చడం కష్టంగా మారింది. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోలు కూడా ఇరు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తల మధ్య ఘర్షణలు జరిగినట్లు చూపిస్తున్నాయి. ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే అభ్యర్థులకు నామినేషన్ దాఖలు చేసే అవకాశం కల్పించడం అధికారుల బాధ్యత. అలాంటి ప్రక్రియలోనే అడ్డంకులు ఎదురవుతున్నాయన్న ఆరోపణలు రావడం ఆందోళన కలిగిస్తోంది. కొన్ని ప్రాంతాల్లో వైసీపీ అభ్యర్థుల నామినేషన్ పత్రాలను టీడీపీ వర్గీయులు లాక్కొని చించేశారన్న వీడియోలు ప్రచారంలోకి వచ్చాయి. మరోవైపు వైసీపీ బలంగా ఉన్న ప్రాంతాల్లో టీడీపీ అభ్యర్థులపైనా దాడులు జరిగినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఘటనల్లో ఎవరు బాధితులు, ఎవరు బాధ్యులు అనే అంశాన్ని రాజకీయ వాదనల ఆధారంగా కాకుండా పూర్తి ఆధారాలతో నిర్ధారించాల్సిన అవసరం ఉంది.వైసీపీ రాష్ట్ర సమన్వయకర్త రామకృష్ణారెడ్డి వెల్లడించిన వివరాల ప్రకారం, రాష్ట్రంలోని 11 జిల్లాల్లో 76 హింసాత్మక ఘటనలు జరిగినట్లు ఆ పార్టీ ఆరోపించింది. వీటిలో వైఎస్సార్ కడప జిల్లాలో 22, పల్నాడులో 18, అన్నమయ్య, తిరుపతి జిల్లాల్లో కలిపి 11 ఘటనలు ఉన్నట్లు పేర్కొంది. అయితే ఈ ఆరోపణలను టీడీపీ ఖండిస్తోంది. ఎన్నికల్లో ఓటమి భయంతో వైసీపీ అనవసర వివాదాలు సృష్టిస్తోందని, ఎన్నికలను వాయిదా వేయించేందుకు ప్రయత్నిస్తోందని అధికార పార్టీ నేతలు విమర్శిస్తున్నారు.పెనుకొండ, కడప , చిత్తూరు , శ్రీకాళహస్తి , పులివెందుల వంటి ప్రాంతాల్లో నామినేషన్ల విషయంలో వివాదాలు చోటుచేసుకున్నట్లు ప్రచారంలో ఉన్న వీడియోలు రాజకీయంగా చర్చకు దారితీశాయి. మరోవైపు పుంగనూరు



పరిధిలోని సదుం, రాయచోటి, మాచర్ల ప్రాంతాల్లో టీడీపీ నేతలు, అభ్యర్థులపై దాడులు జరిగినట్లు ఆరోపణలు వచ్చాయి. చిత్తూరులో వాకర్ సాయంతో నామినేషన్ వేసేందుకు వెళుతున్న టీడీపీ మహిళా అభ్యర్థి అరుణకు ఎదురైన పరిస్థితికి సంబంధించిన వీడియో కూడా సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. కర్నూలు, అన్నమయ్య, శ్రీసత్యసాయి, అనంతపురం జిల్లాల్లో వైసీపీ శ్రేణులు టీడీపీ అభ్యర్థులను అడ్డుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. అదే సమయంలో పల్నాడు, మార్కాపురం, తిరుపతి ప్రాంతాల్లో వైసీపీ అభ్యర్థులకు నామినేషన్ల విషయంలో ఆటంకాలు ఎదురైనట్లు ప్రచారం జరిగింది. కొన్ని ఘటనల్లో వాహనాలు ధ్వంసం కాగా, పోలీసు సిబ్బంది కూడా గాయపడినట్లు సమాచారం. జనసేన కార్యకర్తలపైనా కొన్ని చోట్ల వైసీపీ అభ్యర్థులను అడ్డుకున్నారన్న ఆరోపణలు వచ్చాయి.ఈ పరిణామాలతో పోలీసుల వ్యవహారశైలిపైనా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తమకు అనుకూలంగా వ్యవహరించడం లేదని ఇరు పార్టీల నేతలు పరస్పరం ఆరోపించుకుంటున్నారు. శ్రీసత్యసాయి జిల్లా చెన్నై కొత్తపల్లిలో నామినేషన్ కేంద్రం వద్ద అభ్యర్థులను అనుమతించే విషయంలో వివాదం తలెత్తినట్లు టీడీపీ నేతలు ఆరోపించారు. పోలీసులు లాఠీచార్జి చేయడంతో కొందరికి గాయాలైనట్లు కూడా పేర్కొన్నారు. ఈ ఆరోపణలపై పూర్తి వివరాలు, అధికారిక నిర్ధారణ అవసరం.మొత్తంగా చూస్తే, స్థానిక ఎన్నికలు రాజకీయ ఆధిపత్య పోరుకు వేదికగా మారుతున్నాయి. ఏ పార్టీకి బలం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఆ పార్టీ నేతలు తమ ఆధిపత్యాన్ని నిలబెట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అయితే ఏ పార్టీకి చెందిన వారైనా నామినేషన్లను అడ్డుకోవడం, దాడులకు దిగడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమే. ఆరోపణలపై నిష్పక్షపాత విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు, ప్రతి అభ్యర్థికి స్వేచ్ఛగా నామినేషన్ దాఖలు చేసే అవకాశం కల్పించడమే ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలిగించే మార్గం.దాడులకు దిగడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమే. ఆరోపణలపై నిష్పక్షపాత విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు, ప్రతి అభ్యర్థికి స్వేచ్ఛగా నామినేషన్ దాఖలు చేసే అవకాశం కల్పించడమే ఎన్నికల వ్యవస్థపై

ఎన్నికల వివాదాలకు ఫుల్ స్టాప్ ఎప్పుడు

విజయవాడ : ఆంధ్రప్రదేశ్ స్థానిక సంస్థల ఎన్నికల్లో అనూహ్యమైన రాజకీయ, చట్టపరమైన సమీకరణాలు వెలుగులోకి వస్తున్నాయి. స్థానిక పోరులో నామినేషన్ల ఘట్టం నుంచి మొదలైన వివాదం ఇప్పుడు అత్యున్నత న్యాయస్థానం వరకు చేరినప్పటికీ.. అధికార కూటమి, పొలిటికల్ సర్కిళ్లలో మరో ఆసక్తికరమైన ప్రచారం నడుస్తోంది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ క్షేత్రస్థాయిలో నామినేషన్లను అడ్డుకున్నారు అనే ప్రచారాన్ని ఉద్దేశపూర్వకంగానే తీవ్రతరం చేస్తోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఎంపీటీసీ, జెడ్పీటీసీ నామినేషన్ల తర్వాత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఎన్నికల బహిష్కరణ ప్రకటన వచ్చేలా మానసిక వాతావరణాన్ని సిద్ధం చేసుకుంటోందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్రంలోని పలు సమస్యాత్మక కేంద్రాలు, మున్సిపాలిటీలలో స్థానిక అధికారులు , పోలీసులు తీసుకుంటున్న భద్రతా చర్యలే. శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా, అనవసర ఘర్షణలను నివారించేందుకు పోలీసులు నామినేషన్ కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి, సంబంధిత అభ్యర్థులు, ప్రతిపాదకులను మాత్రమే లోపలికి అనుమతిస్తున్నారు. అయితే, వైసీపీకి చెందిన కొందరు ముఖ్యనేతలు తమ అనుచరగణంతో భారీ రాలీలుగా నామినేషన్ కేంద్రాల వద్దకు వెళ్లేందుకు ప్రయత్నించినప్పుడు పోలీసులు అడ్డుకోవడం సాధారణ పరిపాలనా ప్రక్రియలో భాగమే. కానీ, దీన్నే పక్కాగా తమకు అనుకూలంగా మలుచుకుని మా నేతలను పోలీసులు దగ్గరుండి అడ్డుకుంటున్నారు, నామినేషన్లు వేయనివ్వడం లేదు అని వైసీపీ డిజిటల్ స్పేస్‌లో ముమ్మర ప్రచారం నిర్వహిస్తోందనేది టీడీపీ నేతల ఆరోపణ. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎదురైన ఘోర పరాజయం తర్వాత వైసీపీ



క్షేత్రస్థాయి యంత్రాంగం , ద్వితీయ శ్రేణి నాయకత్వం తీవ్రమైన నైరాశ్యంలో కూరుకుపోయింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోతే, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మిగిలి ఉన్న కొద్దిపాటి ఉనికి కూడా తుడిచిపెట్టుకుపోతుందనే భయం నాయకుల్లో వ్యక్తమవుతోంది. ఈ పరిస్థితుల్లో పోటీ చేసి ఓడిపోవడం కంటే.. ప్రభుత్వ అరాచకాలకు నిరసనగా ఎన్నికలను బహిష్కరించాం అనే నరేటివ్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లడమే పార్టీ ప్రతిష్టకు క్షేమకరమని వైసీపీ అధిష్టానం ఆలోచిస్తున్నట్లు పొలిటికల్ టాక్ నడుస్తోంది. మున్సిపల్ నామినేషన్ల ప్రక్రియను వీలైనంత వివాదాస్పదం చేయడం ద్వారా తమ బహిష్కరణ నిర్ణయానికి పునాది వేసుకునే ప్రయత్నం సాగుతోందని తెలుస్తోంది. నామినేషన్లలో అక్రమా లు జరిగాయంటూ హైకోర్టు, సుప్రీంకోర్టులను ఆశ్రయిం చడం, ఆరోపణలను మీడియా వేదికగా నిరంతరం పబ్లిసిటీ చేయడం ద్వారా.. ఎన్నికల యంత్రాంగం పోలీసులు కూటమికి కొమ్ముకాస్తున్నారు, ఇలాంటి వాతావరణంలో ఎన్నికలు ప్రహసనంగా మారాయి అనే అభిప్రాయాన్ని బలంగా నాటాలని యత్నిస్తున్నారు. మా అభ్యర్థుల ప్రాణాలకు రక్షణ లేదు, అందుకే మేము ఈ ప్రజాస్వామ్య రహిత ఎన్నికలను బహిష్కరిస్తున్నాం అని బాహాటంగా ప్రకటించడానికి పార్టీకి ఒక బలమైన సాకు దొరుకుతుందని భావిస్తున్నారు.తమకు ప్రజా మద్దతు ఉందని, కానీ అధికార యంత్రాంగాన్ని అడ్డం పెట్టుకుని టీడీపీ నేతలు దౌర్జన్యాలకు పాల్పడుతూ, నామినేషన్ పత్రాలను లాక్కోవడం, అభ్యర్థులను భౌతికంగా అడ్డుకోవడం వల్లే తాము న్యాయపోరాటం చేయాల్సి వస్తోందని వారు వాదిస్తున్నారు. సుప్రీంకోర్టు కూడా నామినేషన్ల ప్రక్రియను సమీక్షించి గడువు పెంపును పరిశీలించాలని సూచించడమే తమ ఆరోపణలకు నిదర్శనమని వారు స్పష్టం చేస్తున్నారు. స్థానిక పోరులో సాగుతున్న ఈ యుద్ధం రాబోయే రోజుల్లో మరింత ఆసక్తికరంగా మారనుంది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఎస్ఈసీ , పోలీసులు ఎంతటి పటిష్ట భద్రత కల్పించినా, ఒకవేళ వైసీపీ నిజంగానే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలను బహిష్కరిస్తే.. అది రాష్ట్ర రాజకీయాల్లో సరికొత్త రగడకు దారితీస్తుంది. నామినేషన్ల గడువు సమీపిస్తున్న కొద్దీ వైసీపీ వ్యూహం బహిష్కరణ వైపా లేక పూర్తిస్థాయి పోరాటం వైపా అనేది తేలిపోనుంది.రాజకీయాల్లో సరికొత్త రగడకు దారితీస్తుంది. నామినేషన్ల గడువు సమీపిస్తున్న కొద్దీ వైసీపీ వ్యూహం బహిష్కరణ వైపా లేక పూర్తిస్థాయి పోరాటం వైపా

పోలింగ్‌కు ముందే కూటమి సత్తా

-మొదటిపేజీ తరువాయి

పట్టుదలతో పని చేస్తామని చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టబోతున్న రాఘవరెడ్డి తెలిపారు.

కడప నగరపాలక ఎన్నికల్లో 50 డివిజన్‌లు ఏకగ్రీవమయ్యాయి. టీడీపీ 47, బీజేపీ 2, జనసేన ఒక డివిజన్‌లో ఏకగ్రీవమయ్యాయి. మేయర్ సహా 16 డివిజన్లకు ఎన్నికలు జరగనున్నాయి. బద్వేల్ మున్సిపల్ పీఠాన్ని తెలుగుదేశం కైవసం చేసుకుంది. ఛైర్‌పర్సన్‌గా సోమేసుల దివ్యతేజ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మైదుకూరు మున్సిపాలిటీ ఛైర్మన్ పీఠం టీడీపీ వశమైంది. ఛైర్మన్‌గా ధనపాల జగన్‌మోహన్ ఏకగ్రీవమయ్యారు. ఆళ్లగడ్డ మున్సిపల్ ఛైర్‌పర్సన్‌గా షేక్ అనీషా(టీడీపీ)తో పాటు 32 వార్డులను తెలుగుదేశం కైవసం చేసుకుంది. కమలాపురం నగర పంచాయతీ కూడా టీడీపీ కైవసం చేసుకుంది. ఛైర్‌పర్సన్‌గా స్వప్నతో పాటు 22 మంది టీడీపీ, ఒక బీజేపీ కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాజంపేట మున్సిపాలిటీ ఛైర్‌పర్సన్‌గా తెలుగుదేశానికి చెందిన దొంతం గాయత్రి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. ఎర్రగుంట్ల మున్సిపాలిటీ పీఠం బీజేపీ ఖాతాలో పడింది. ఛైర్‌పర్సన్‌గా గోర్ల మధులత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 27 వార్డుల్లో కూటమి అభ్యర్థుల ఏకగ్రీవమయ్యారు. ఎర్రగుంట్లలో ఒక వార్డుకు మాత్రమే ఎన్నిక జరగనుంది. పులివెందుల మున్సిపాలిటీలో 20 వార్డులు టీడీపీ కైవసం చేసుకుంది. ఛైర్‌పర్సన్ సహా మరో 20 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి.

పల్నాడు జిల్లా దాచేపల్లి నగర పంచాయతీ ఛైర్మన్‌గా టీడీపీ అభ్యర్థి తంగేళ్ల శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దాచేపల్లిలో ఛైర్మన్‌తో పాటు 28వార్డుల్లో కూటమి అభ్యర్థులు ఏకగ్రీవమయ్యారు. గురజాల నగర పంచాయతీ ఛైర్మన్‌గా తెలుగుదేశానికి చెందిన నేలవల్లి బొల్లయ్యతో పాటు 23 వార్డుల్లో కూటమి అభ్యర్థుల ఏకగ్రీవంగా గెలుపొందారు. పిడుగురాళ్ల మున్సిపాలిటీపై కూడా టీడీపీ జెండా ఎగిరింది. తెలుగుదేశానికి చెందిన బాబావలి ఛైర్మన్?గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు ప్రకటించారు. చిలకలూరిపేట 48 వార్డుల్లో 16 వార్డుల్లో కూటమి అభ్యర్థులు ఏకగ్రీవం కాగా పురపాలక ఛైర్‌పర్సన్ బరిలో ఐదుగురు అభ్యర్థులు ఉన్నారు.

ప్రకాశం జిల్లా దర్శి మున్సిపాలిటీ జనసేన కైవసం చేసుకుంది. ఛైర్‌పర్సన్‌గా దారం సుబ్బారావుతో పాటు 28 వార్డుల్లో కూటమి అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కనిగిరి మున్సిపాలిటీపై టీడీపీ జెండా ఎగిరింది. ఛైర్‌పర్సన్‌గా తిరుపతమ్మతో పాటు 30 మంది కౌన్సిలర్ అభ్యర్థులు ఏకగ్రీవమయ్యారు. అనంతపురం జిల్లాలోని తాడిపత్రి మున్సిపాలిటీలో 48 వార్డులకు 30 వార్డుల్లో టీడీపీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 37వ వార్డు కౌన్సిలర్‌గా జేసీ ప్రభాకర్‌రెడ్డి గెలుపొందారు. ఆత్మకూరు మున్సిపాలిటీని టీడీపీ కైవసం చేసుకుంది. మున్సిపల్ ఛైర్మన్‌గా గోవిందరాజులు(టీడీపీ)తో పాటు 32 వార్డులకు 27 వార్డులు ఏకగ్రీవమయ్యాయి.

అన్నమయ్య జిల్లా రాయచోటి మున్సిపాలిటీని తెలుగుదేశం కైవసం చాటింది. రాయచోటి ఛైర్మన్‌గా బోనమల ఖాదర్‌వలి(టీడీపీ)తో పాటు 44 వార్డుల్లో కూటమి అభ్యర్థులు ఏకగ్రీవమయ్యారు. తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు మున్సిపాలిటీలోని నాలుగు వార్డుల్లో టీడీపీకి చెందిన అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 2 మున్సిపాలిటీలను తెలుగుదేశం కైవసం చేసుకుంది. పుంగనూరు మున్సిపాలిటీ ఛైర్‌పర్సన్ నయామ్‌తాజ్(టీడీపీ) 32 వార్డులు ఏకగ్రీవమయ్యాయి. నగరి మున్సిపాలిటీ ఛైర్‌పర్సన్ సహా 3 వార్డులకు ఏకగ్రీవంగా అభ్యర్థులు ఎన్నికయ్యారు. నగరి మున్సిపల్ ఛైర్‌పర్సన్‌గా శ్రీనివాసన్(టీడీపీ) విజయం సాధించారు.చిత్తూరు నగరపాలిక సంస్థ ఎన్నికల్లో 51 డివిజన్లు, కుప్పం మున్సిపాలిటీలో 13 వార్డులను తెలుగుదేశం కైవసం చేసింది.

ఆంధ్రప్రదేశ్‌పైకి దూసుకొస్తున్న 'అర్ణబ్'


-మొదటిపేజీ తరువాయి

సమయంలో గంటకు 140 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీయొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమై సహాయక చర్యలకు సిద్ధమైంది. ఈ తుపాను గత ఏడాది వచ్చిన 'మొంథా' తుపాను కంటే తీవ్రంగా ఉండొచ్చని ఏపీఎస్డీఎంఏ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. ఫోన్‌లో 'ది హిందూ'తో మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎలాంటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు పూర్తి సన్నద్ధతతో ఉన్నామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇప్పటికే 12 రాష్ట్ర విపత్తుల స్పందన దళం 7 జాతీయ విపత్తుల స్పందన దళం బృందాలు ఉన్నాయని, ముందుజాగ్రత్త చర్యగా మరో మూడు చీణ=ళీ బెటాలియన్లను కేంద్రం నుంచి అభ్యర్థించినట్లు వివరించారు. తుపాను తీవ్రతకు పాత కచ్చా ఇళ్లు, చెట్లు పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఉందని, పక్కా ఇళ్లకు కూడా స్వల్ప నష్టం వాటిల్లవచ్చని ఆయన అంచనా వేశారు. బాపట్ల, కృష్ణా, పశ్చిమ గోదావరి, అంబేద్కర్ కోనసీమ, కాకినాడ, అనకాపల్లి, విశాఖపట్నం, విజయనగరం జిల్లాల్లోని లోతట్టు ప్రాంతాల ప్రజలను అక్టోబర్ 27వ తేదీలోగా సురక్షిత ప్రాంతాలకు, పునరావాస కేంద్రాలకు తరలించాలని జిల్లా కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు ప్రఖర్ జైన్ వెల్లడించారు. ఈ పునరావాస కేంద్రాలలో పారిశుద్ధ్యం, నిత్యావసర సరుకుల నిల్వలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. తిరుపతి, నెల్లూరు జిల్లాలపై తుపాను ప్రభావం పెద్దగా ఉండకపోవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. ఆదివారం మధ్యాహ్నానికే తూర్పు మధ్య, ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తీవ్ర వాయుగుండంగా మారింది. ఇది సోమవారం తెల్లవారుజామున తుపానుగా, మంగళవారానికి తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (xవీణ) తెలిపింది. సోమవారం శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురవొచ్చని, మంగళవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా వర్ష తీవ్రత పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. ఆదివారం తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో 40 మిల్లీమీటర్ల లోపు మోస్తరు వర్షపాతం నమోదైంది. భారత వాతావరణ శాఖ గణాంకాల ప్రకారం, 1971 నుంచి 2026 మధ్య ఆంధ్రప్రదేశ్ తీరాన్ని 61 తుపానులు తాకగా, వాటిలో హుద్‌హుద్‌తో సహా 10 తుపానులను 'అతి తీవ్ర తుపానులు'గా వర్గీకరించారు. ఈ కేటగిరీలో చివరిసారిగా 2018లో 'తిత్లీ' తుపాను పలాస సమీపంలో తీరం దాటింది. ఇప్పటికే విశాఖ తీరంలో సముద్రం అల్లకల్లోలంగా ఉంది. ప్రజలకు సహాయం కోసం 112, 1070, 1800 425 0101 టోల్ ఫ్రీ నంబర్లను ప్రభుత్వం అందుబాటులో ఉంచింది.

సరకు రవాణాలో ఏపీ పోర్టులకు దేశంలో 2వ స్థానం

-మొదటిపేజీ తరువాయి

మేజర్ పోర్టు, గంగవరం, కాకినాడ డీప్ వాటర్, కృష్ణపట్నం, కాకినాడ యాంకరేజ్, రవ్వ నాన్-మేజర్ పోర్టుల ద్వారా సరకు రవాణా సామర్థ్యం ఏటా సుమారు 327.5 ఎంఎంటీలుగా ఉంది. ఇందులో 64.12 శాతం మాత్రమే రవాణా చేయడం సాధ్యమైంది. దీన్ని మరింత పెంచాలన్నది ప్రభుత్వ లక్ష్యం. నిర్మాణంలో ఉన్న రామాయపట్నం, మూలపేట, మచిలీపట్నం, కాకినాడ పోర్టులను పూర్తి చేయడం ద్వారా దేశంలోని నాన్-మేజర్ ఓడరేవుల కార్గో సామర్థ్యంలో 20 శాతం వాటా సాధించాలని భావిస్తోంది.



సరకు రవాణాలో 10.35% పెరుగుదల

విశాఖపట్నం పోర్టు నుంచి 2025-26లో 91.17 ఎంఎంటీల సరకు రవాణా జరగ్గా, గత ఆర్థిక సంవత్సరంలో అది 82.62 ఎంఎంటీలుగా ఉంది. ఈ ప్రకారం సరకు రవాణాలో 10.35 శాతం పెరుగుదల నమోదైంది. ఇదే వ్యవధిలో రాష్ట్రంలోని నాన్-మేజర్ పోర్టుల ద్వారా 118.83 ఎంఎంటీల సరకు రవాణా జరిగింది. 2024-25లో ఇది 104.32 ఎంఎంటీలుగా ఉంది. గత ఏడాదితో పోలిస్తే కార్గో రవాణా 14.51 ఎంఎంటీలు పెరిగింది. నౌకల టర్న్ ఎరౌండ్ సమయం తగ్గించడం, పోర్టులో సౌకర్యాలు మెరుగు పరచడం కార్గో రవాణా పెరగడానికి కారణమని అధికారులు తెలిపారు.

ఏటా 109 ఎంఎంటీల సరకు రవాణా

రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న నాలుగు కొత్త పోర్టులను అందుబాటులోకి తేవడం ద్వారా 2026-27లో కార్గో రవాణా సామర్థ్యాన్ని రెట్టింపు చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యం. అందుకు అనుగుణంగా ఏపీ మారిటైం పాలసీని రూపొందించింది. రాష్ట్రంలోని నాన్-మేజర్ పోర్టుల మొత్తం సరకు రవాణా సామర్థ్యాన్ని ఏడాదికి 191 ఎంఎంటీల నుంచి 285 ఎంఎంటీలకు పెంచాలన్నదే పాలసీ లక్ష్యం. నాలుగు కొత్త పోర్టుల మొదటి దశ నిర్మాణం పూర్తయితే ఏటా 109 ఎంఎంటీల సరకు రవాణా సామర్థ్యం అందుబాటులోకి వస్తుంది. నాన్-మేజర్ పోర్టుల మొత్తం సరకు రవాణా సామర్థ్యాన్ని ఏడాదికి 191 ఎంఎంటీల నుంచి 285 ఎంఎంటీలకు పెంచాలన్నదే పాలసీ లక్ష్యం. నాలుగు కొత్త పోర్టుల మొదటి దశ నిర్మాణం పూర్తయితే ఏటా 109 ఎంఎంటీల సరకు రవాణా సామర్థ్యం అందుబాటులోకి వస్తుంది.

ప్రజలు కష్టాలు తీరుస్తా-పట్టణ అభివృద్ధే లక్ష్యం.

-మున్సిపాలిటీ వైసీపీతోనే అభివృద్ధి సాధ్యం
-ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించండి
-ఇంటింటా ప్రచారంలో వైఎస్ ప్రమీలమ్మ
పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 25





పులివెందుల మున్సిపాలిటీ అభివృద్ధే లక్ష్యంగా, ప్రజల కష్టాలు తీర్చే విధంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని వైఎస్సార్‌సీపీ మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థి వైయస్ ప్రమీలమ్మ పేర్కొన్నారు . ఈ సందర్భంగా పులివెందుల పట్టణ పరిధిలోని ఐదవ వార్డ్ బయమ్మ తోట క్రిస్టియన్ లైన్ తదితర ప్రాంతాలలో వైయస్ ప్రమీలమ్మ, వైయస్ శిల్ప లు మరియు వైఎస్ఆర్సిపి మహిళలతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించగా, ప్రతి ఇంట వైఎస్ ప్రమీలమ్మకు వార్డు ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా వైఎస్ పరిమిలమ్మ వార్డు ప్రజలతోముఖాముఖిగా మాట్లాడుతూ మున్సిపాలిటీలో ప్రజలుఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని, హామీ తెలియజేస్తూ, పట్టణ సమగ్ర అభివృద్ధి సాధించడం,వార్డు వరిధిలోని ప్రతి ఇంటికీ నిరంతర స్వచ్ఛమైన మంచినీటిసరఫరా ,డ్రైనేజీల ఆధునీకరణ, వీధిలైట్ల సమస్యలు వంటి కార్యక్రమాలు చేపట్టడం,తమ ప్రథమ ప్రాధాన్యత అని ప్రజలకు స్పష్టమైన హామీ తెలియజేస్తూ మున్సిపాలిటీ ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు, మీ అమూల్యమైన ఓటు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వార్డు ప్రజలను అభ్యర్థిస్తూ ప్రచారం,కొనసాగించారు.ఈసందర్భంగా వైఎస్ ప్రమీలమ్మ వైసిపి మహిళలలు ప్రచారానికి వెళ్లిన ప్రతి వార్డు మహిళలు హారతులు పట్టి ఘన స్వాగతం పలికి పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళ కార్యకర్తలు నాయకులు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బీటెక్ రవి అండదండలతో కూటమి అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తా







-పులివెందుల మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి చంటి కుటుంబం సంపూర్ణ మద్దతు..
పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 25

పులివెందుల మున్సిపల్ చైర్మన్ కూటమి అభ్యర్థి తూగుట్ల గీత కుమారి, కూటమి కౌన్సిలర్ల అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా రాజకీయ సమీకరణాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. ఈ క్రమంలో పులివెందుల టీడీపీ కార్యాలయం పక్క వీధికి చెందిన చంటి నివాసానికి అక్కులగారి విజయ్ కుమార్ రెడ్డి, నల్లాగారి భాస్కర్ రెడ్డి ,కూటమి నాయకులతో కలిసి పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి వెళ్ళడం జరిగింది. ఈ సందర్భంగా చంటి కుటుంబ సభ్యులు పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి కి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. పులివెందుల మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి తమ వంతు సహకారం అందిస్తామని, బీటెక్ రవి కి అండగా ఉంటూ కూటమి అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తామని చంటి కుటుంబ సభ్యులు స్పష్టం చేశారు. కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ముందుకు సాగుతామని వారు బీటెక్ రవి కి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చంటి కుటుంబ సభ్యులు టిడిపి నాయకులు శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పులివెందులలో ఎన్నికల ప్రచారం..

-మాజీ జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి!
పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 25





పులివెందుల మున్సివల్ ఎన్నికల నేపథ్యంలో చైర్మన్ అభ్యర్థి తూగుట్ల గీత కుమారి, కూటమి కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ పులివెందుల మాజీ జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి పులివెందుల మున్సిపాలిటీ లోని 20వ వార్డులో కూటమి కౌన్సిలర్ అభ్యర్థి మునివర్ధన్ యాదవ్ కి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుని, కూటమి అభ్యర్థులకు మద్దతు తెలిపి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

శిల్పారామం లో ఆకట్టుకున్న జానపద నృత్య ప్రదర్శన.





పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 25

పులివెందుల శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా, ఆదివారం చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లి కళాతరంగని సమస్త, మాస్టర్ రాజేష్ బాబు కళాబృందం వారిచే జానపద, సినీ నృత్య ప్రదర్శన వారి పిల్లల ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడినాయి. చిత్తూరు జిల్లా బైరెడ్డి వారి పల్లి కళాతరంగనీ సమస్త వారి విద్యార్థులుచే నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అలాగే ప్రాంగణమంతా సందడిగ మారింది. మహాగణపతి మనసాస్పరామి అనే భక్తి పాటతో మొదలై, మల్లెపూల పల్లకి మందార పల్లకి,బాసింగ బలాబలారే, నీ మెడలో నా మెడలో. మల్లెల దండ,ఇరుముడి కట్టు శబరిమలై,హి ఇస్ సో క్యూట్, మాస్ మాస్ జాతర,మనోహరి మనోహరి,యేషనాగుల కట్టమీద మొదలగు పాటలకు చిన్నారులు నృత్యం చేసి ఆకట్టుకున్నారు, ప్రేక్షకులు చిన్నారులను కరతాల ధ్వనులతో ప్రోత్సహించి అభినందించారు. ఈ కార్యక్రమ ఏర్పాట్లను శిల్పారామం వరిపాలన అధికారి బి. సుధాకర్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో శిల్పారామం నిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ బి సుబ్బారావు మరియు ఎం ఇస్మాయిల్, సౌండ్ సిస్టం ఆపరేటర్ కిషోర్ మరియు ఇతర నిబ్బంది పాల్గొన్నారు.

పులివెందుల మున్సిపల్ అభివృద్ధి కూటమి నే సాధ్యం





-ఇస్లాంపురం లో 12వ వార్డులో వైకాపాకు ఎదురుదెబ్బ
- టీడీపీలోకి చేరికలు
-టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవిలి
పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 25

పులివెందుల మున్సిపాలిటీ లోని ఇస్లాంపురం విధి 12వ వార్డులో వైకాపాకు ఎదురుదెబ్బ – టీడీపీలోకి చేరికలు జరుగుతున్నాయని పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా పార్టీలోకి చేరిన వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ, ఈ వార్డులో బలమైన వ్యక్తి, అనేక కుటుంబాలతో సంబంధాలు ఉన్న అన్వర్ బాషా మరియు ఆయన స్నేహితులు, కుటుంబ సభ్యులు తెలుగుదేశం పార్టీలో చేరారు.ముస్లిం కుటుంబాలలో చదువుకునే పిల్లలు ఎక్కువమంది ఉన్నారని, గతంలో ఎన్టీ రామారావు ఒక్కరికే ఇస్తే అమ్మఒడి రూపంలో తల్లులకు వందనం పేరుతో పిల్లలందరికీ ఆ పథకం అందేలా చేశారని పేర్కొన్నారు.మున్సిపల్ ఎన్నికలలో 12వ వార్డులో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అక్రమ్ అనే వ్యక్తిని గెలిపించే బాధ్యత తీసుకుంటున్నట్లు తెలిపారు. పులివెందుల మున్సిపాలిటీ లో కూటమి అభ్యర్థులు 20 మంది కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని,ధ్రువీకరణ పత్రాలు కూడా తీసుకువచ్చారని చెప్పారు.గత 40 సంవత్సరాలుగా పులివెందులలో తాగునీరు, డ్రైనేజీ సమస్యలు అలాగే ఉన్నాయని, అధికార పార్టీకి కౌన్సిల్‌లో మెజారిటీ లేనందున అభివృద్ధి కోసం తాము కూడా ఒక అవకాశం ఇవ్వాలని కోరారు. అన్వర్ కి, వారి స్నేహితులకు, కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీలోకి మనస్ఫూర్తిగా ఆహ్వానం వలుకుతున్నాము. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు తూగుంట్ల మధుసూదన్ రెడ్డి వార్డు ప్రజలు తెలుగుదేశం కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కమల్ అమృత్ వాణి-296



ప్రకృతేః సౌందర్యరక్షా కళాహృదయలక్షణమ్।
నిర్జీవే చిత్రరూపే?పి భావజాగరణం కళా॥
తాత్పర్యం. కళ అనేది కేవలం రంగుల కలయిక కాదు;మనసులోని అనుభూతులకు రూపమిచ్చే సృజనాత్మక శక్తి.ఒక చిత్రం మాటలేకుండానే సందేశాన్ని అందించగలదు.ఒక సంగీత స్వరం అలసిన హృదయానికి ఊరటనివ్వగలదు.ఒక నాటకం సమాజంలోని సమస్యలను మన ముందుంచగలదు.కళాకారుడి ప్రతిభ వినోదాన్ని అందించడంలోనే కాదు,మనుషుల్లో ఆలోచనను, సున్నితత్వాన్ని మేల్కొల్పడంలోనూ ఉంటుంది.సహజ సౌందర్యాన్ని మానవ అనుభవాలను కళలో ప్రతిబింబించినప్పుడు అది కాలాన్ని దాటి నిలిచే సాంస్కృతిక సంపదగా మారుతుంది.మనసులను స్పృశించి మంచి ఆలోచనలను రేకెత్తించే కళ సమాజానికి అమూల్యమైన వరం.

✍కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

మానవత స్వచ్ఛంద సేవలు అభినందనీయం



పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 25

పులివెందులలోని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ ఎన్ శంభురెడ్డి అధ్యక్షతన ఆదివారము ఉదయం స్థానిక గీతా మందిరంలో నిర్వహించిన మానవత నెలవారీ సమావేశంలో ముఖ్య అతిథులుగా హాజరైన ఆర్ బయపరెడ్డి రిటైర్డ్ తెలుగు లెక్చరర్ మరియు బి.శ్రీనివాస రెడ్డి హెచ్ఎం మానవతా సేవలను ప్రశంసిస్తూ విద్యార్థులలో మానవతా విలువలను పాదుకొల్పవలసినదిగాసూచించారు. .మానవత చైర్మన్ డివి కొండారెడ్డి తమ ప్రసంగములో ఫ్రీజర్ బాక్సులను ఉచితంగా అందజేయడం జరుగుతుందని,ట్రాన్స్పోర్ట్ చార్జి మాత్రము వినియోగదారులే భరించాలని సూచించారు. సిరిగిరెడ్డి విశ్వనాథ రెడ్డి రిటైర్డ్ లెక్చరర్ మాట్లాడుతూ ప్రతి మనిషి సమాజంలో తన ఉనికిని చాటుకునే పనులు చేయాలన్నారు. సమావేశానికి హాజరైన సభ్యులకు డివి కొండారెడ్డి అల్పాహారమును ఏర్పాటు చేశారు .ఈ సమావేశంలో పి కృష్ణమూర్తి సభ్యులందరికీ నొప్పి నివారణ తైలమును వంపిణీ చేశారు .జాతీయ గీతాలాపనతో సమావేశం ముగిసినది.

మున్సిపల్ ఎన్నికలు20 వార్డులు ఏకగ్రీవం-మిగిలిన 20 వార్డుల్లో హోరాహోరీ పోరు!




పులివెందుల అర్బన్ కదిలించే వార్త అక్టోబర్ 25:

పులివెందుల మున్సిపాలిటీ ఎన్నికల చిత్రం స్పష్టమైంది.మొత్తం 40 వార్డులు ఉన్న ఈ పురపాలక సంఘంలో సగం వార్డులు ఏకగ్రీవం కాగా మిగిలిన స్థానాల్లో ప్రత్యక్ష పోరు నెలకొంది.కౌన్సిలర్ స్థానాలతో పాటు మున్సిపల్ చైర్మన్ పీఠం కోసం జరగనున్న పోలింగ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది.?పులివెందుల మున్సిపాలిటీలో ?మొత్తం వార్డులు 40 ఉండగా ?ఏకగ్రీవమైన వార్డులు 20,?పోటీ జరగనున్న వార్డులు 20,?చైర్మన్ పీఠం అన్ని 40 వార్డుల పరిధిలో చైర్మన్ ఎన్నిక కోసం పోలింగ్ నిర్వహించనున్నారు.?పోటీ జరుగుతున్న 20 వార్డుల్లో ఓటర్లు రెండు ఓట్లు (వార్డు కౌన్సిలర్‌కు ఒకటి,చైర్మన్‌కు ఒకటి) వేయాల్సి ఉంటుంది.?కౌన్సిలర్ ఏకగ్రీవమైన మిగిలిన 20 వార్డుల్లో ఓటర్లు చైర్మన్ అభ్యర్థి కోసం ఒక ఓటు మాత్రమే వేస్తారు.పులివెందుల పురపాలక సంఘంలో ?ఏకగ్రీవమైన వార్డులు (20)1, 2, 3, 4, 5, 7, 14, 16, 17, 19, 22, 29, 30, 32, 34, 35, 36, 37, 38, 40.?పోటీ జరిగే వార్డులు (20)6, 8, 9, 10, 11, 12, 13, 15, 18, 20, 21, 23, 24, 25, 26, 27, 28, 31, 33, 39.?నగం వార్డులు ఏకగ్రీవం కావడంతో,మిగిలిన 20 వార్డుల్లో ముఖాముఖి పోటీ రసవత్తరంగా మారింది. అభ్యర్థులు ప్రచారాన్ని ముమ్మరం చేయగా,అధికారులు పోలింగ్ ఏర్పాట్లను వేగవంతం చేస్తున్నారు.

భక్తి భావంతో అమ్మవారికి విశేష పూజలు

-ప్రత్యేక అలంకారంలో అంకాలమ్మ తల్లి
సింహాద్రిపురం కదిలించే వార్త అక్టోబర్ 25



సింహాద్రిపురం మండలం అంకాలమ్మ గూడూరు లో ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రసిద్ధిగాంచిన అతి పురాతనమైన అంకాలమ్మ దేవస్థానంలో ఆదివారాన్ని పురస్కరించుకొని భక్తి భావంతో విజయదశమి పండుగ చివరి రోజు అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. ఆదివారం ఆలయ ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో అమ్మవారికి ఉదయాస్తమాన పంచామృత అభిషేకం లలిత సహస్రనామం, మహా మంగళ హారతులు తదితర పూజ కైకర్యాల అనంతరం అమ్మవారు పట్టు వస్త్రాలతో గజమాలతో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ అత్యంత శోభాయమానంగా దేవి శరన్నవరాత్రులు ఘనంగా నిర్వహించడం జరిగిందని, చివరి రోజు ఆదివారం ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడి అమ్మవారి నామస్మరణతో భక్తులు వివిధ పక్క జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో పాల్గొని విశేష పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించడం జరిగిందన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు వంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

తుడా ఛైర్మన్ డా. డాలర్స్ దివాకర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసిన రేణిగుంట మండల కూటమి ఎంపీటీసీ అభ్యర్థులు

-తుడా ఛైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డా. డాలర్స్ దివాకర్ రెడ్డి గారిని రేణిగుంట మండలానికి చెందిన కూటమి పార్టీ ఎంపీటీసీ అభ్యర్థులు మర్యాదపూర్వకంగా కలిశారు.

రేణిగుంట కదిలించే వార్త 25 అక్టోబర్



స్థానిక కార్యాలయంలో ఆయనను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తుడా ఛైర్మన్ డా. డాలర్స్ దివాకర్ రెడ్డి గారితో అభ్యర్థులు కాసేపు సమావేశమై, రేణిగుంట మండలంలోని రాజకీయ పరిస్థితులు మరియు గ్రామాల్లో నెలకొన్న స్థానిక పరిస్థితులపై చర్చించారు.ఈ కార్యక్రమంలో రేణిగుంట మండల కూటమి ఎంపీటీసీ అభ్యర్థులతో పాటు వలువురు స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కుళాయి స్వామికి, ఆశీస్సులతో హఫీజ్ ఉల్లా త్వరగా కోలుకోవాలి

-కుళాయి స్వామికి ప్రత్యేక ప్రార్థనలు

-మొక్కు చెల్లించుకున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు అబ్దుల్ కుదుస్

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 25



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ హఫీజ్ ఉల్లా త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజల మధ్యకు రావాలని ఆకాంక్షిస్తూ వైఎస్సార్‌సీపీ నాయకుడు అబ్దుల్ కుదుస్ గూగూడు కుళాయి స్వామిని దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. షేక్ హఫీజ్ ఉల్లా ఆయురారోగ్యాలతో ఉండాలని, ఆయనకు స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటూ మొక్కు న్నారు. ఈ సందర్భంగా అబ్దుల్ కుదుస్ మాట్లాడుతూ షేక్ హఫీజ్ ఉల్లా త్వరగా కోలుకుని మునుపటిలా ప్రజాసేవలో చురుగ్గా పాల్గొనాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావడమే తమ ఆకాంక్ష అని పేర్కొన్నారు

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ

-పులివెందుల ప్రజల కూటమి వైపు అడుగులు! -

-బీటెక్ రవిల





పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 25

పులివెందుల నియోజకవర్గ ప్రజలు కూటమి వైపు అడుగులు వేస్తున్నారని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ పనిచేస్తుందని రానున్న స్థానిక సంస్థ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ విజయకేతం ఎగరబోతోందని పులివెందుల టిడిపి ఇన్చార్జి బీటెక్ రవి పేర్కొన్నారు. పులివెందుల మున్సిపాలిటీలోని ఇస్లాంపురం 12వ వార్డుకు చెందిన అన్వర్ ,తో పాటు 30 కుటుంబలు పెనుగొండ చిన్న తరుణ్ (=15 చిన్న), తూగుట్ల మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారందరికీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించాను. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ స్వాగతం పలుకుతున్నాను. ప్రజలకు అందుబాటులో ఉంటూ మున్సిపల్ ఎన్నికల్లో కూటమి గెలుపే లక్ష్యంగా పులివెందుల అభివృద్ధి కోసం కలిసి పనిచేద్దాం అని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి రూరల్ మండలంలో కూటమి విజయానికి సమష్టిగా కృషి చేయాలి: తుడా ఛైర్మన్ డా. డాలర్స్ దివాకర్ రెడ్డి

-స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో తిరుపతి రూరల్ మండల నాయకులతో కీలక భేటీ

తిరుపతి రూరల్ కదిలించే వార్త 25 అక్టోబర్



పాల్గొన్న చంద్రగిరి ఎమ్మెల్యే తనయుడు పులివర్తి వినీల్, మండల ముఖ్య నేతలు రాబోయే ఎంపీటీసీ,జడ్పీటీసీ స్థానిక సంస్థల ఎన్నికల్లో తిరుపతి రూరల్ మండలంలో కూటమి అభ్యర్థుల ఘన విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సమష్టిగా పనిచేయాలని తుడా ఛైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డా. డాలర్స్ దివాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఆదివారం తిరుపతి రూరల్ మండలంలోని స్థానిక పరిస్థితులు, తాజా రాజకీయ సమీకరణాలపై మండల ముఖ్య నాయకులతో ఆయన ప్రత్యేకంగా సమావేశమై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని గారి తనయుడు పులివర్తి వినీల్ తిరుపతి రూరల్ ముఖ్య నాయకులు,తదితరులు పాల్గొన్నారు. కూటమిలోని అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు పూర్తి సమన్వయంతో పనిచేసి,తిరుపతి రూరల్ మండలంలోని అన్ని ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలను క్లీన్ స్వీప్ చేసేలా వ్యూహాత్మకంగా అడుగులు వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రూరల్ మండల అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు, కూటమి ఎంపీటీసీ,జడ్పీటీసీ అభ్యర్థులు,వివిధ గ్రామాల కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తిరుపతి రూరల్ మండలంలో కూటమి విజయానికి సమష్టిగా కృషి చేయాలి: తుడా ఛైర్మన్ డా. డాలర్స్ దివాకర్ రెడ్డి

-స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో తిరుపతి రూరల్ మండల నాయకులతో కీలక భేటీ

తిరుపతి రూరల్ కదిలించే వార్త 25 అక్టోబర్



పాల్గొన్న చంద్రగిరి ఎమ్మెల్యే తనయుడు పులివర్తి వినీల్, మండల ముఖ్య నేతలు రాబోయే ఎంపీటీసీ,జడ్పీటీసీ స్థానిక సంస్థల ఎన్నికల్లో తిరుపతి రూరల్ మండలంలో కూటమి అభ్యర్థుల ఘన విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సమష్టిగా పనిచేయాలని తుడా ఛైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డా. డాలర్స్ దివాకర్ రెడ్డి పిలుపునిచ్చారు.స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఆదివారం తిరుపతి రూరల్ మండలంలోని స్థానిక పరిస్థితులు, తాజా రాజకీయ సమీకరణాలపై మండల ముఖ్య నాయకులతో ఆయన ప్రత్యేకంగా సమావేశమై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని గారి తనయుడు పులివర్తి వినీల్ తిరుపతి రూరల్ ముఖ్య నాయకులు,తదితరులు పాల్గొన్నారు.కూటమిలోని అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు పూర్తి సమన్వయంతో పనిచేసి,తిరుపతి రూరల్ మండలంలోని అన్ని ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలను క్లీన్ స్వీప్ చేసేలా వ్యూహాత్మకంగా అడుగులు వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రూరల్ మండల అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు, కూటమి ఎంపీటీసీ,జడ్పీటీసీ అభ్యర్థులు,వివిధ గ్రామాల కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంకాలమ్మ కరుణించి కాపాడమ్మా

-ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన అంకాలమ్మ తల్లి

పులివెందుల అర్బన్ అక్టోబర్ 25



పులివెందల పట్టణం పార్నపల్లి రోడ్డు సమీపంలో నడిబొడ్డున కొలువై ఉన్న అంకాలమ్మ తల్లికి ఆదివారం పర్వదినాన ప్రత్యేక పూజలు ఆలయ ప్రధాన అర్చకులు సురేష్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం ఉదయాస్తమాన అమ్మవారికి పంచామృతాభిషేకం, సహస్రనామార్చన, కుంకుమార్చన, తదితర పూజా కైకర్యాల అనంతరం పట్టు వస్త్రాలతో అమ్మవారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

-ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ

ప్రతి ఆదివారం ఆలయానికి వస్తున్నటువంటి భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక చర్యలు ఏర్పాటు చేస్తూ జాగ్రత్తలు వహిస్తున్నామని తెలిపారు. అనంతరం ఆలయ నిర్వహణ ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ అధికారులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

పులివెందులలో టిడిపి పార్టీ తరఫున నాలుగు ఏకగ్రీవం

-టిడిపి కౌన్సిలర్లు అభ్యర్థుల గెలుపే ధ్యేయం

-పులివెందుల కంచుకోట ను బద్దలు కొట్టేందుకు యువ నాయకుడు మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి

-నగిరిగుట్టలో టిడిపి కౌన్సిలర్ల అభ్యర్థుల గెలుపుకు చక్రం తిప్పిన నల్లగారి భాస్కర్ రెడ్డి

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 25



పులివెందులలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో 30, 35 ,36, 37, నగిరిగుట్ట వార్డులలో ఏకగ్రీవం చేసేందుకు నల్లగారి భాస్కర్ రెడ్డి చక్రం తిప్పాడు. పులివెందుల వైయస్ కంచుకోటలో నగిరిగుట్టలో నాలుగు వార్డులు ఏకగ్రీవంగా చేసి చరిత్ర సృష్టించారు. 30 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా ఆయన సతీమణి నల్ల గారి అనురాధ పోటీ చేయగా పోటీ చేసిన ఇద్దరు వ్యక్తులను బీటెక్ రవి ఆదేశాలతో భాస్కర్ రెడ్డి తెలివితేటలతో వారిని ఎన్నికల్లో పోటీల్లోనే లేకుండా చేయడం జరిగింది. పులివెందులలో టిడిపి పార్టీ తరఫున నాలుగు ఏకగ్రీవం అవడం చరిత్రలోనే మొదటిసారి, ఇది సువర్ణ అధ్యాయంలో లిఖించే విజయమని ప్రజలు అంటున్నారు. వైయస్ కంచుకోటలో బీటెక్ రవి బాగా వేసి 20 వార్డులు ఏకగ్రీవం చేయడం చర్చనీయాంశంగా మారింది. జరగబోయే ఎన్నికల్లో 20 వార్డులలో ఇంకా ఎన్ని వార్డులు కూటమి గెలుచుకుంటుందో వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. అయితే చరిత్రలో ఎప్పుడు లేని విధంగా ఇన్ని వార్డులు ఏకగ్రీవంగారంతో ప్రజలు ఇదే చర్చగా గుసగుసలాడుతున్నారు.

పులివెందుల కంచుకోట ను బద్దలు కొట్టేందుకు యువ నాయకుడు మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) పులివెందులలో అడుగుపెట్టినప్పటి నుండి అన్ని విజయాలే సాధిస్తూ వస్తున్నాడని చెప్పవచ్చు. మొన్న జరిగిన జడ్పిటిసి ఉప ఎన్నికల్లో తన సతీమణి మా రెడ్డి లతా రెడ్డిని గెలిపించేందుకు చాయ్యక్తుల కృషి చేశారు. ఇప్పుడు పులివెందులలో చైర్మన్ అభ్యర్థి తూగుట్ల గీత కుమారిని గెలిపించేందుకు, 20 వార్డులలో కౌన్సిలర్లు అభ్యర్థులను ఆయన పులివెందులలో నిరంతరం ప్రచారాలు చేస్తూ వారిని బలపరుస్తూ ముందుకు నడుస్తూ వారిని నడిపిస్తున్నారు. పులివెందులలో ఎన్ని ఏకగ్రీవం కావడానికి గల కారణం ఏమిటి అని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనప్పటికీ నగిరిగుట్టలో నాలుగు వార్డులు ఏకగ్రీవం కావడం చరిత్ర తిరగరాసినట్లు అయింది.

ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీల్లో చైతన్య హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

-రాష్ట్ర, జిల్లా స్థాయి పోటీలకు పలువురు విద్యార్థుల ఎంపిక

వేంపల్లె అక్టోబర్ 25 (కదిలించే వార్త):



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ క్రీడా పోటీల్లో వేంపల్లె చైతన్య హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి పాఠశాలకు గుర్తింపు తీసుకొచ్చారు. కడప మున్సిపల్ స్టేడియం, పులివెందుల స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లలో నిర్వహించిన బాస్కెట్‌బాల్, చెస్, ఖో-ఖో, అథ్లెటిక్స్ పోటీల్లో సత్తా చాటి రాష్ట్ర, జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.కడప మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన అండర్-14 బాస్కెట్‌బాల్ పోటీల్లో పి. ప్రణీత్, అభినవ్ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అదేవిధంగా అండర్-14 చెస్ విభాగంలోనూ చైతన్య హైస్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికై తమ ప్రతిభను చాటుకున్నారు.పులివెందుల స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో నిర్వహించిన అండర్-17 ఖో-ఖో పోటీల్లో మేఘనాథ్, తరుణ్ సాయి ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అథ్లెటిక్స్ విభాగంలో 800 మీటర్ల పరుగు పందెంలో బి. మైనావతి ప్రథమ స్థానం సాధించారు. 1,500 మీటర్ల పరుగు విభాగంలో బి. గౌతమ్ రెడ్డి, 400 మీటర్ల పరుగు విభాగంలో కాశేశ్వర్ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.విద్యార్థులు వివిధ క్రీడా విభాగాల్లో సాధించిన విజయాల పట్ల పాఠశాల చైర్మన్ బి. చక్రపాణి రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ వారిని అభినందించారు. చదువుతో పాటు క్రీడలకు కూడా పాఠశాలలో ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి, వారు రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో మరిన్ని విజయాలు సాధించేలా అవసరమైన ప్రోత్సాహం, సహకారం అందిస్తున్నామని పేర్కొన్నారు.విద్యార్థుల విజయాల వట్ల పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, క్రీడా విభాగం సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారు. తదుపరి స్థాయి పోటీల్లోనూ విద్యార్థులు విజయాలు సాధించి పాఠశాలకు మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

బీజేపీ, టీడీపీ, జనసేన, వైసీపీ ప్రజాస్వామ్య హంతక పార్టీలు

-స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించండి.. ప్రజాస్వామ్యాన్ని కాపాడండి

-కాంగ్రెస్ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి

వేంపల్లె అక్టోబర్ 25 (కదిలించే వార్త):



స్థానిక సంస్థల ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని రాజ్యసభ మాజీ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం వేంపల్లెలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ, టీడీపీ, జనసేన, వైసీపీ పార్టీలపై తీవ్ర విమర్శలు చేశారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలోని టీడీపీ--జనసేన కూటమి పాలనతో పాటు ప్రతిపక్ష వైసీపీ వ్యవహారశైలిపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నాలుగు పార్టీలు రాష్ట్రానికి రాహు, కేతువుల్లా దాపురించాయని విమర్శించారు. ఆయా పార్టీల వల్ల రాష్ట్రం రావణకాష్టంగా మారిందని, ప్రజలకు ప్రశాంతత కరువైందని ఆరోపించారు. బియ్యం, పప్పుధాన్యాలు, వంటనూనెలు, ఉల్లి, మిర్చి, ఆకుకూరలు, కూరగాయలు సహా నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని తులసిరెడ్డి పేర్కొన్నారు. ధరల పెరుగుదలతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పండుగల సమయంలోనూ కుటుంబ సభ్యులందరూ తృప్తిగా భోజనం చేసే పరిస్థితి లేదని అన్నారు. ధరల నియంత్రణపై కేంద్రంలోని మోదీ ప్రభుత్వం, రాష్ట్రంలోని చంద్రబాబు ప్రభుత్వం, ప్రతిపక్ష వైసీపీ తగిన శ్రద్ధ చూపడం లేదని విమర్శించారు.రాష్ట్రంలో కరువు తీవ్రంగా ఉందని, సాగునీరు, తాగునీరు, వశుగ్రాసం, ఉపాధి అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తులసిరెడ్డి అన్నారు. కరువు పరిస్థితులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను ఆయన తీవ్రంగా విమర్శిస్తూ ప్రభుత్వాల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు.వైసీపీ, కూటమి పార్టీల పాలనలో రాష్ట్రం అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా, అరాచక ఆంధ్రప్రదేశ్‌గా మారిందని తులసిరెడ్డి ఆరోపించారు. భూములు, ఇసుక, మద్యం, గనులు, ఎర్రచందనం, ఎర్రమట్టి, సబ్సిడీ బియ్యం తదితర రంగాల్లో మాఫియా కార్యకలాపాలు కొనసాగుతున్నాయని విమర్శించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు, ప్రజల సమస్యలపై పాలకులు మరింత బాధ్యతతో వ్యవహరించాలని అన్నారు.చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి వండుగను జరుపుకుంటామని తులసిరెడ్డి పేర్కొన్నారు. దుర్గామాత మహిషాసురుడిని, శ్రీరాముడు రావణాసురుడిని సంహరించిన పురాణగాథలను ప్రస్తావిస్తూ, అదే స్ఫూర్తితో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నాయని తాను భావిస్తున్న బీజేపీ, టీడీపీ, జనసేన, వైసీపీ పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ మీడియా సమావేశంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కదిరి ప్రసాద్ గౌడ్, ఎస్సీ సెల్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లెం విజయభాస్కర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథరెడ్డి, ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

9, 21వ వార్డుల్లో ఎన్నికల ప్రచారంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ సతీమణి త్రివేణి

కదిలించే వార్త ధర్మవరం, అక్టోబరు 25:--





ధర్మవరం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్యాశాఖ మంత్రి, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ సతీమణి త్రివేణి ఆదివారం ఉదయం 9వ, 21వ వార్డుల్లో పర్యటించారు. బీజేపీ తరఫున పోటీ చేస్తున్న 9వ వార్డు అభ్యర్థి తులసి దాస్, 21వ వార్డు అభ్యర్థి దాసరి అఖిలతో పాటు ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. అభ్యర్థులకు మద్దతు కోరడంతో పాటు స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలపై ప్రత్యేకంగా ఆరా ఎన్నికల ప్రచారంలో భాగంగా త్రివేణి ఆయా వార్డుల ప్రజలతో మాట్లాడిన సమయంలో స్థానికంగా ఎదురవుతున్న మౌలిక సదుపాయాల సమస్యలను పలువురు ఆమె దృష్టికి తీసుకొచ్చారు. ప్రజలు తెలిపిన సమస్యలను ఆమె శ్రద్ధగా వింటూ, వాటి వివరాలను తెలుసుకున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను మంత్రి సత్యకుమార్ యాదవ్ దృష్టికి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత త్వరగా పరిష్కారమయ్యేలా కృషి చేస్తామని త్రివేణి వారికి తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ, అవసరమైన చర్యలు తీసుకునేలా అధికారులతో మాట్లాడతామని భరోసా ఇచ్చారు.

-కమలం గుర్తుకు ఓటేసి ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించండి.

9వ వార్డు బీజేపీ అభ్యర్థి తులసి దాస్, 21వ వార్డు బీజేపీ అభ్యర్థి దాసరి అఖిలలను కమలం గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయా వార్డుల ప్రజలను కోరారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను గుర్తించి, వార్డుల అభివృద్ధికి కృషి చేసే అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల అవసరాలను తెలుసుకుంటూ, స్థానిక సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయడం ఎంతో ముఖ్యమని ఆమె పేర్కొన్నారు. అదేవిధంగా ధర్మవరం మున్సిపల్ చైర్మన్ వదవికి ఎన్డీఏ కూటమి తరపున పోటీ చేస్తున్న వరిశే సుధాకర్‌ను సైకిల్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని త్రివేణి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కౌన్సిలర్ అభ్యర్థులతో పాటు చైర్మన్ అభ్యర్థికి కూడా ప్రజలు తమ మద్దతు అందించాలని, ధర్మవరం పట్టణ అభివృద్ధికి ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. నిర్వహించిన ఈ ప్రచార కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పులివెందులలో పోటాపోటీగా పుర ఎన్నికల ప్రచారం

-అనుభవం చూడాలంటూ వైకాపా, ఒక్కసారి అవకాశం ఇవ్వాలంటూ తెదేపా

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 25

పులివెందుల మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పట్టణంలో పుర పోరులో తెదేపా మరియు వైకాపా పోటాపోటీ ప్రచారం నిర్వహిస్తూ అనుభవానికి మరోసారి అవకాశం ఇవ్వాలంటూ వైకాపా, ఒక్కసారి అవకాశం ఇవ్వాలంటూ తెదేపా ఎవరికి వారే ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. పుర పోరులో నామినేషన్ ప్రక్రియ ముగిసిన తర్వాత ప్రచారంలో భాగంగా ప్రధాన పార్టీల అభ్యర్థులు ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు. ఇందులో భాగంగా పులివెందుల పట్టణంలోని మైత్రి లేఔట్ కాలనీ, రాజీవ్ నగర్ కాలనీలో కూటమి పార్టీ నాయకులు, పట్టణంలోని ముద్దనూరు రోడ్డు, చిన్నన్న రూములు తదితర ప్రాంతాలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పోటాపోటీగా ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కూటమి మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థి తూగుట్ల గీతా కుమారి తరపున టీడీపి ఇన్చార్జ్ జీవిక్ రవి, ఆయన సతీమణి మారెడ్డి లతా రెడ్డి, గీతా కుమారి భర్త తూగుట్ల మధుసూదన్ రెడ్డి ప్రచారంలో పాల్గొని ఓటర్లను కలిశారు. కాలనీలోని ఇళ్ల వద్దకు వెళ్లి ప్రజలతో మమేకమవుతూ, తమ పార్టీ అభ్యర్థికి మద్దతు తెలపాలని కోరారు. మున్సిపల్ ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి గీతా కుమారిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. మరోవైపు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థి వైఎస్ ప్రమీలమ్మ ఆమె భర్త వైఎస్ మనోహర్ రెడ్డి ప్రచారంలో పాల్గొన్నారు. ముద్దనూరు రోడ్డు, చిన్నన్న రూములలో ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుస్తూ, తమ పార్టీ అభ్యర్థికి మద్దతుగా నిలవాలని కోరారు. వైసీపీ అభ్యర్థి విజయానికి కృషి చేస్తూ ప్రచారాన్ని కొనసాగించారు. రెండు ప్రధాన



పార్టీల అభ్యర్థుల తరపున ముఖ్య నాయకులు ప్రచారంలో పాల్గొనడంతో పట్టణంలో ఎన్నికల సందడి నెలకొంది. ఓటర్లను తమవైపు తిప్పుకునేందుకు ఇరు పార్టీల నాయకులు ప్రయత్నిస్తున్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పీఠాన్ని దక్కించుకోవడమే లక్ష్యంగా కూటమి, వైసీపీ తమ ప్రచార వ్యూహాలకు పదును పెడుతున్నాయి. దీంతో పులివెందుల మున్సిపల్ ఎన్నికల పోరు రోజురోజుకూ ఆసక్తికరంగా మారుతోంది. ఈ



పోటాపోటీ ప్రచారం ఎన్నికల వేళ పట్టణ రాజకీయాల్లో మరింత ఉత్కంఠను పెంచుతోంది. మరి పులివెందుల ఓటర్లు ఎవరికి మద్దతుగా నిలుస్తారు? కూటమి అభ్యర్థి గీతా కుమారికి పట్టం కడతారా? వైసీపీ అభ్యర్థి ప్రమీలమ్మకు అండగా నిలుస్తారా? అనేది ఎన్నికల ఫలితాల్లో తేలనుంది.

తిరునగరిలో ప్రచార హోరు.

-కూటమి అభ్యర్థులు గెలుపే లక్ష్యం. ఎమ్మెల్యేలు

తిరుపతి రూరల్ కదిలించే వార్త 25 అక్టోబర్

తిరుపతిలో మునిసివల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు నగరంలో విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించారు.టిడిపి మేయర్ అభ్యర్థి జేబీ శ్రీనివాస్ తో కలిసి ఆయా డివిజన్లో పరిధిలో కూటమి అభ్యర్థులు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఆదివారం తిరుపతి కార్పొరేషన్ పరిధిలోని 8, 9, 11, 12, 21, 61, 62, 63, 64, 65 డివిజన్లలో విస్తృతంగా ప్రచారం చేశారు. ప్రతి డివిజన్ లో ప్రజలతో మమేకమై వారికి చేసిన సంక్షేమ అభివృద్ధి తో పాటు భవిష్యత్తులో చేసే మంచిని వివరిస్తూ అంతా ముందుకు సాగారు. ఈ సందర్భంగా మేయర్ అభ్యర్థి జేబీ శ్రీనివాస్ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా భావించి, కూటమి ప్రభుత్వం ఓవైపు రాష్ట్రాన్ని, మరోవైపు తిరుపతి నగరాన్ని శరవేగంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అభివృద్ధిని కాంక్షించే ప్రజలు కూటమి అభ్యర్థులకు ఓటు వేసి అఖండ మెజారిటీతో తనను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు అరణి శ్రీనివాసులు, అమరనాథ్ రెడ్డి, మురళీ మోహన్,



టీడీపీ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షురాలు పనబాక లక్ష్మి, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నర్సింహ యాదవ్, నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, రాష్ట్ర కార్యదర్శులు అన్నా అనిత, కుమారమ్మ, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి భానుప్రకాష్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ లు పులిగోరు మురళీ కృష్ణారెడ్డి, సురా సుధాకర్ రెడ్డి, సింగం శెట్టి సుబ్బరామయ్య, మన్యం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

31వ వార్డులో ముమ్మరంగా ఇంటింటి ప్రచారం

-వైఎస్ ప్రమీలమ్మ, కావేటి అంజనప్పలను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపు

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 25:

పులివెందుల పట్టణ సమగ్ర అభివృద్ధి,సంక్షేమ పథకాల నిరంతర అమలు కేవలం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆ పార్టీ సీనియర్ నాయకులు వైఎస్ మనోహర్ రెడ్డి స్పష్టం చేశారు.పులివెందుల పురపాలక సంఘం పరిధిలోని 31వ వార్డులో ఆదివారం ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది.?స్థానిక నాయకులు,కార్యకర్తలతో కలిసి వైఎస్ మనోహర్ రెడ్డి వార్డులోని ప్రతి వీధిలో విస్తృతంగా పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించే కరపత్రాలను వంపిణీ చేశారు.?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పులివెందుల పట్టణాన్ని అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రజలంతా





వైఎస్సార్‌సీపీ వెన్నంటే నిలవాలని కోరారు. మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిని వైఎస్ ప్రమీలమ్మతో పాటు, 31వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కావేటి అంజనప్పకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని వార్డు ప్రజలను చేతులెత్తి అభ్యర్థించారు.వార్డులో తాగునీరు,డ్రైనేజీ,అంతర్గత రోడ్లు,వీధి దీపాల వంటి మౌలిక వసతుల కల్పనకు తమ అభ్యర్థులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ కృషి చేస్తారని భరోసా ఇచ్చారు.?ఈ ప్రచార కార్యక్రమంలో వార్డు ప్రజలు, మహిళలు,యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని అభ్యర్థులకు ఘన స్వాగతం పలికారు.కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కమలాపురం నగర పంచాయతీ లో టీడీపీ జెండా రెప...రెప

-చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన గొంగల్ రెడ్డి స్వప్న

కమలాపురం కదిలించే వార్త అక్టోబర్ 25

కమలాపురం నగర పంచాయతీ టిడిపి కైవాసం చేసుకుంది కమలాపురం నగర పంచాయతీకి నిర్వహించిన ఎన్నికల నామినేషన్ ప్రక్రియ పూర్తి కావడంతో నామినేషన్ల పరిశీలన విత్డ్రాల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది అయితే కమలాపురం నగర పంచాయతీలో 23 వార్డులు ఉన్నాయి 23 వార్డులకు 22 మంది అభ్యర్థులు టిడిపి తరఫున బిజెపి తరఫున ఒక్కరు మాత్రమే నామినేషన్ల సమర్పించారు అయితే సుప్రీంకోర్టు తీర్పు ఆధారంగా



అభ్యర్థుల జాబితా ఆదివారం ప్రకటించారు ఇందులో చైర్మన్ అభ్యర్థితో పాటు 22 మంది కౌన్సిలర్లు టిడిపి తరఫున ఏకగ్రీవం కాక ఒక్క కౌన్సిలర్ బిజెపి తరఫున ఏకగ్రీవంగ ఎంపిక అయింది వైసిపి నుంచి ఒకరు కూడా నామినేషన్ వేయకపోవడంతో కమలాపురం నగర పంచాయతీ చైర్మన్ పీఠాన్ని టిడిపి సొంతం చేసుకుంది ఈ విజయంతో టిడిపిలో సంబరాలు మొదలయ్యాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కడప నగరంలో కాంగ్రెస్ మేయర్ అభ్యర్థి ఎన్నికల ప్రచార జోరు.

-కడప నగర అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీకి మద్దతివ్వాలి: కాంగ్రెస్ నగర అధ్యక్షులు సయ్యద్ గౌస్ పీర్

కడప అక్టోబర్ 25 కదిలించే వార్త

కడప నగర మేయర్‌గా పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడప నగర అధ్యక్షులు సయ్యద్ గౌస్ పీర్ గారి సతీమణి సయ్యద్ జహానారా బేగంను ప్రజలు తమ ఓట్లతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ కడప నగర అధ్యక్షుడు సయ్యద్ గౌస్ పీర్ కోరారు.ఆదివారం ఉదయం కడప నగరంలోని అల్మాస్పేట సర్కిల్ నుంచి మట్టి పెద్దపులి, రెండు గాంధీ బొమ్మ 7 రోడ్ల వరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సయ్యద్ గౌస్ పీర్ మాట్లాడుతూ నగరంలోని డివిజన్ల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ మేయర్ అభ్యర్థి గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. నగర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ప్రజలు తమ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని కోరారు. తెలుగుదేశం, వైసిపి పార్టీలు రౌడీయిజం, గుండాయిజం చేయడంతో ప్రజలు బయ భ్రాంతులకు గురవుతున్నారని తెలిపారు. ఇలా రౌడీయిజం పార్టీలకు ఓటు వేయడం వల్ల ప్రజలకు నష్టమవుతుందని అలాగే నగర అభివృద్ధి చెందదని తెలిపారు. ఇలాంటి పార్టీలను పక్కనపెట్టి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి నగర అభివృద్ధికి తోడ్పాటు ఇవ్వాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అంజన్ కుమార్, కోటపాటి లక్ష్మయ్య, షేక్ అమీర్ భాష, సిరౌద్దీన్, సొదాగర్ సాదిక్, ఫజతుల్లా,చాంద్ బాషా, అఖిల్, మైనుద్దీన్, అలీ ఖాన్, షేక్ ఆన్వార్, జాఫీర్ అలీ, సాదిక్, మురాద్, శ్యామలాదేవి, హమీదా



ఖానం, గఫార్, మహబూబ్ బాషా, ముబారక్, సుబ్రహ్మణ్యం, ఇనాం, అక్రమ్ తో పాటు పలువురు మహిళలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ కోసం భవనాన్ని దానం చేసిన లక్ష్మీపతి దంపతులు

కడప అక్టోబర్ 25 కదిలించే వార్త

నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ అందించి, ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో బద్వేలు పట్టణంలోని అంజనేయ నగర్‌లో ఉన్న తమ స్వార్జితమైన మూడు అంతస్తుల భవనాన్ని మూన్ ఫౌండేషన్‌కు దానం చేసినట్లు ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. ఆదివారం ఈ సందర్భముగా కడప నగరం ప్రెస్ క్లబ్లో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కే.శే. అరిశాది సుబ్బయ్య కుమారుడు, స్వర్గీయ అరిశాది పవన్ కుమార్ జ్ఞాపకార్థం ఆయన పేరు చిరస్థాయిగా నిలిచేలా ఎ. లక్ష్మీపతి, ఆయన సతీమణి ఆశా సుబ్బరత్నం తమ వంతు సామాజిక సేవగా ఈ భవనాన్ని మూన్ ఫౌండేషన్‌కు ఉచితంగా గిఫ్ట్ డీడి ద్వారా అందజేశారు. 2026 జూన్ 11న ఈ గిఫ్ట్ డీడి రూపం లో రిజిస్ట్రేషన్ చేసినట్లు ఫౌండేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. మూన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో యువతీ యువకులకు, మహిళలకు ఉచిత శిక్షణ అందించడంతో పాటు ప్లేస్‌మెంట్, స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు సుమారు వది వేల మందికి పైగా శిక్షణ అందించి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు వెల్లడించారు.ఎదాతలు అందించిన భవనంలో త్వరలోనే బద్వేలు పట్టణంతో పాటు పరిసర గ్రామాలకు చెందిన నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ కార్యక్రమాలు, ఉపాధి కల్పనకు సంబంధించిన కార్యక్రమాలు ప్రారంభించనున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ వి. శివకుమార్, కార్యదర్శి వి. నాగ శర్వాణి తెలిపారు.



సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి తమ స్వార్జితమైన భవనాన్ని ఫౌండేషన్‌కు అందించిన ఎ. లక్ష్మీపతి, ఆయన సతీమణి ఆశా సుబ్బరత్నంకు ఫౌండేషన్ ప్రతినిధులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు వి. మహేష్ తదితరులు పాల్గొన్నారు.

తుడా ఛైర్మన్ డా. డాలర్స్ దివాకర్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన రేణిగుంట మండల కూటమి ఎంపీటీసీ అభ్యర్థులు

-తుడా ఛైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డా. డాలర్స్ దివాకర్ రెడ్డి గారిని రేణిగుంట మండలానికి చెందిన కూటమి పార్టీ ఎంపీటీసీ అభ్యర్థులు మర్యాదపూర్వకంగా కలిశారు.



రేణిగుంట కదిలించే వార్త 25 అక్టోబర్

స్థానిక కార్యాలయంలో ఆయనను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తుడా ఛైర్మన్ డా. డాలర్స్ దివాకర్ రెడ్డి గారితో అభ్యర్థులు కాసేపు సమావేశమై, రేణిగుంట మండలంలోని రాజకీయ పరిస్థితులు మరియు గ్రామాల్లో నెలకొన్న స్థానిక పరిస్థితులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట మండల కూటమి ఎంపీటీసీ అభ్యర్థులతో పాటు పలువురు స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపి కార్పొరేటర్లు జోరుగా ప్రచారం అశోక్ నగర్



తిరుపతి రూరల్ కదిలించే వార్త 25 అక్టోబర్

తిరుపతి మున్సివల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 45వ వార్డు అభ్యర్థి విజయలక్ష్మి అశోక్ నగర్ లో ప్రచారం నిర్వహించారు 45 వ వార్డు ప్రతి ఇంటికి పోయి సైకిల్ గుర్తుకే ఓటు ఇవ్వాలని ఓటర్లను అభ్యర్థించారు టిడిపి నాయకులు మన్యం శ్రీనివాసులు. యువరాజ్. గోవిందు. సురేష్. మునయ్య. అనిత. విజయలక్ష్మి. కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు

తిరస్కరించబడిన జడ్పిటిసి నామినేషన్ల పై అప్పీలుకు దరఖాస్తు చేసిన ముగ్గురు అభ్యర్థులు


- జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు అదనపు జిల్లా ఎన్నికల అధికారి ఆర్. గోవిందరావు


తిరుపతి కలెక్టరేట్ కదిలించే వార్త 25 అక్టోబర్



తిరుపతి స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నామినేషన్లు తిరస్కరించబడిన అభ్యర్థుల్లో ముగ్గురు జెడ్ పి టి సి అభ్యర్థులు అప్పీలు దరఖాస్తు చేసుకోవడం జరిగిందని జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు అదనపు జిల్లా ఎన్నికల అధికారి అథారిటీ ,ఆర్. గోవిందరావు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో ఈనెల 24వ తేదీ వరకు దాఖలైన జడ్పిటిసి నామినేషన్లలో తిరస్కరించబడిన నామినేషన్ లకు సంబంధించి ఈనెల 25న జిల్లా కలెక్టరేట్ లో అప్పీలు చేసుకునే అవకాశం కల్పించామని, ఇందులో భాగంగా తొట్టంబేడు మండల జెడ్ పి టి సి అభ్యర్థులు మణిబాబు పోతుగుంట, పెనగడం గురవయ్య మరియు పాకాల జెడ్ పి టి సి అభ్యర్థి ఎస్.స్వర్ణ కుమారీ లు మొత్తం ముగ్గురు అప్పీలుకు దరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు.

ముక్కోటి క్షేత్రంలో కనువిందు చేసిన డ్రోన్ లేజర్ షో ఆకాశంలో ఆధ్యాత్మిక వెలుగులు.. భక్తులను మంత్రముగ్ధులను చేసిన దివ్య ప్రదర్శన





తిరుపతి రూరల్ కదిలించే వార్త 25 అక్టోబర్

తిరుపతి జిల్లాలో చంద్రగిరి మండలం తొండవాడలోని శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానం ముక్కోటి క్షేత్రంలో నిర్వహించిన డ్రోన్ లేజర్ షో భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ముక్కోటి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన ఈ అద్భుత ప్రదర్శనతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ాత్రి వేళ ఆకాశంలో రంగురంగుల కాంతులు, లేజర్ వెలుగులు, డ్రోన్‌ల ద్వారా ప్రదర్శించిన దృశ్యాలు భక్తులను మంత్రముగ్ధులను చేశాయి. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆధ్యాత్మికతతో మేళవించి నిర్వహించిన ఈ విసూత్న కార్యక్రమం ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శ్రీ అగస్త్యేశ్వర స్వామి, శ్రీ ఆనందవల్లి అమ్మవార్ల దివ్య సన్నిధిలో నిర్వహించిన ఈ ప్రదర్శనను తిలకించేందుకు భక్తులు ఆసక్తి చూపించారు. ఆకాశంలో వెలుగుల విన్యాసాలు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని సృష్టించాయి. ముక్కోటి ఉత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న ప్రత్యేక పూజలు, ధార్మిక కార్యక్రమాలతో పాటు డ్రోన్ లేజర్ షో భక్తులకు సరికొత్త అనుభూతిని అందించింది. సంప్రదాయ ఆధ్యాత్మిక వైభవానికి ఆధునిక సాంకేతికత తోడవడంతో తొండవాడ ముక్కోటి క్షేత్రం భక్తజన సందోహంతో సందడిగా మారింది. భక్తి, ఆధ్యాత్మికత, ఆధునిక సాంకేతికతల సమ్మేళనంగా నిలిచిన డ్రోన్ లేజర్ షో ముక్కోటి ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది అని ఆలయ ధర్మకర్త మొగిలి ఇందుమౌళి రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు.

ఎస్సీ మోర్చాకు ఒక్క సీటు కేటాయించకపోవడంతో బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడికి పనతల సురేష్ రాజీనామా



కడప అక్టోబర్ 25 కదిలించే వార్త

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ ఎస్సీ మోర్చాకు ఒక్క సీటు కూడా కేటాయించకపోవడంతో బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు వనతల సురేష్ తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. కడప నగరంలోని వైఎస్సార్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ సందర్భంగా ఆదివారం కడప నగరం వైయస్సార్ ప్రెస్ క్లబ్లో వనతల సురేష్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ నాయకత్వంలో పార్టీ ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. తాను ఏబీవీపీ నుంచి బీజేపీలో చేరి పార్టీ కోసం వనిచేస్తున్నానని తెలిపారు. అయితే, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ మోర్చాకు ఒక్క సీటు కూడా కేటాయించకపోవడం వట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడిగా తన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించలేకపోయానని భావిస్తున్నట్లు తెలిపారు. అందుకే రాష్ట్ర అధ్యక్ష పదవికి రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నానని, తన రాజీనామాను ఆమోదించాలని పార్టీ నాయకత్వాన్ని కోరుతున్నట్లు చెప్పారు. రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్ష పదవికి రాజీనామా చేసినప్పటికీ, బీజేపీలో సామాన్య కార్యకర్తగా కొనసాగుతానని వనతల సురేష్ స్పష్టం చేశారు.

స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహాలపై ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్‌తో జనసేన అభ్యర్థుల భేటీ





జగ్గంపేట అక్టోబర్ 25 (కదిలించే వార్త):

జగ్గంపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు నామినేషన్లు దాఖలు చేసిన జనసేన పార్టీ అభ్యర్థులు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ తుమ్మలపల్లి రమేష్ తో కలిసి కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, ఎన్నికల కార్యాచరణ, అభ్యర్థుల సమన్వయం తదితర అంశాలపై ఎంపీతో చర్చించారు. నాలుగు మండలాల్లో పార్టీ అభ్యర్థులు అనుసరించాల్సిన ప్రణాళికలు, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అంశాలపై ఈ భేటీలో చర్చించారు.

పెద్దాపురంలో మెగా కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్-సీఐ వైఆర్కే

-120 ఇళ్లలో తనిఖీలు.. 250 మందితో పోలీసులు ముఖాముఖి

-మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రజల సహకారం అవసరం





పెద్దాపురం అక్టోబర్ 25 (కదిలించే వార్త):

జిల్లాలో నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల కట్టడి, ప్రజల భద్రతను పటిష్టం చేసే లక్ష్యంతో జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం (అక్టోబర్ 25) పెద్దాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని వాలు తిమ్మాపురం టిడ్కో అపార్ట్‌మెంట్ల ప్రాంతంలో ఆపరేషన్ త్రిశూల్‌లో భాగంగా మెగా కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ చేవట్టారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా 120 ఇళ్లలో తనిఖీలు నిర్వహించి, 250 మంది స్థానిక ప్రజలతో పోలీసులు ముఖాముఖి మాట్లాడారు. సరైన పత్రాలు లేని ఐదు వాహనాలను గుర్తించారు. అనుమానాస్పద ప్రాంతాలు, ఇళ్లలో తనిఖీలు నిర్వహించడంతో పాటు టిడ్కో గృహాల్లో నివసిస్తున్న ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. శాంతిభద్రతల పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, ముఖ్యంగా యువతపై వాటి ప్రభావం గురించి ప్రజలకు వివరించారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచిస్తూ, వాటి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా స్థానికులతో మాదకద్రవ్య వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు. మాదకద్రవ్యాలపై సమాచారం అందించేందుకు ఈగల్ టోల్‌ఫ్రీ నంబర్ 1972కు విస్తృత ప్రచారం కల్పించారు. ఈ ఆపరేషన్‌లో పెద్దాపురం సీఐ వై.ఆర్.కె. శ్రీనివాస్, ఎస్సై యు. పాపారావు, పోలీస్ సిబ్బంది, ఈగల్ టీమ్ సభ్యులు సమన్వయంతో పాల్గొన్నారు.

జె కొత్తూరులో టీడీపీ ఎంపీటీసీగా సైనం రామలక్ష్మి శ్రీను ఏకగ్రీవ ఎన్నిక

జగ్గంపేట అక్టోబర్ 25 (కదిలించే వార్త):

జగ్గంపేట మండలం జె కొత్తూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీకి ఘన విజయం దక్కింది.ఎంపీటీసీ స్థానానికి కూటమి పార్టీల బలపరిచిన తెలుగుదేశం అభ్యర్థిగా పోటీ చేసిన సైనం రామలక్ష్మి శ్రీను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సుపరిపాలన, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వం, జగ్గంపేట శాసనసభ్యుడు , టీటీడీ బోర్డు సభ్యుడు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ ఆశీస్సులు, కృషితోనే ఈ ఏకగ్రీవం సాధ్యమైందని నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఎంపీటీసీగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా సైనం రామలక్ష్మి శ్రీను మాట్లాడుతూ, తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న జె కొత్తూరు గ్రామ ప్రజలకు, మద్దతు తెలిపిన కూటమి నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, పవన్ కళ్యాణ్ సహకారంతో, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆశీస్సులతో జె కొత్తూరు గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. గతంలో జె కొత్తూరు గ్రామానికి ఉప సర్పంచ్ గా సేవలందించారు.ఈ ఏకగ్రీవ ఎన్నికతో జె కొత్తూరు గ్రామంలో కూటమి బలం మరోసారి రుజువైందని, గ్రామ ప్రజలు కూటమి ప్రభుత్వంపై ఉంచిన నమ్మకానికి ఇదే నిదర్శనమని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని సంబరాలు జరుపుకున్నారు.



ఇర్రిపాక ఎంపీటీసీ అభ్యర్థి సుర్ల అప్పారావు ఇంటింటా ప్రచారం



జగ్గంపేట అక్టోబర్ 25 (కదిలించే వార్త):

జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామ ఎంపీటీసీ అభ్యర్థిగా జగ్గంపేట శాసనసభ్యుడు , జ్యోతుల నెహ్రూ కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ ఆశీస్సులతో కూటమి పార్టీల బలపరిచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సుర్ల అప్పారావు శనివారం గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులను కలిసి తమకు ఓటు వేసి ఎంపీటీసీగా గెలిపించాలని అభ్యర్థించారు.తెలుగుదేశం పార్టీకి సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను ఎంపీటీసీగా గెలిపిస్తే ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సహకారంతో ఇర్రిపాక గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తానని, గ్రామంలో ఉన్న సమస్యలన్నింటినీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కారిస్తానని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వ హయాంలోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని, సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరుతున్నాయని తెలిపారు.జగ్గంపేట జడ్పిటిసి అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ నుండిపోటీ చేస్తున్న జీను మణిబాబుకి సైకిల్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని అన్నారు. రెండు ఓట్లు ఇస్తారని రెండు ఓట్లు సైకిల్ గుర్తుపై వేసి గెలిపించాలని అన్నారు.ఈ ప్రచార కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ బస్వా చిన్న బాబు, టిడిపి సీనియర్ నాయకులు పంతం సత్యనారాయణ, జ్యోతుల నాగబాబు, జ్యోతుల సత్యమూర్తి, పంతం తమ్మి రాజుబాబు, కొండ్రపు సూరిబాబు, కోనేటి వెంకటేశ్వరరావు, జ్యోతుల బాబ్జి కూటమి నాయకులు, టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

పాతూరులోని ఆర్యవైశ్య అమ్మవారి శాలలో జనసేన-

తెలుగుదేశం-బీజేపీ కూటమి ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం...







అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 25 :

సమావేశంలో పాల్గొన్న పరిశ్రమల శాఖ మంత్రి డి.జి.భరత్, మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, జనసేన జిల్లా అధ్యక్షుడు, అహుడ చైర్మన్ శ్రీ టి.సి.వరుణ్, కూటమి మేయర్ అభ్యర్థి అజేష్ యాదవ్, ఆర్యవైశ్య సంఘం నాయకులు లక్ష్మయ్య, జిల్లా అధ్యక్షుడు రంగయ్య తదితర ప్రముఖులు...

-కూటమి అభ్యర్థులకు మద్దతుగా నాయకుల పిలుపు...

62 డివిజన్లో కూటమి అభ్యర్థుల విజయానికి సమిష్టిగా పనిచేయాలన్న జనసేన జిల్లా అధ్యక్షులు శ్రీ టి.సి.వరుణ్ అనంత సాగరం సుందరీకరణ కు టి.సి.వరుణ్ విజన్ పట్ల మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్ ప్రశంసలు.. కూటమి అభ్యర్థుల విజయానికి సమన్వయంతో పనిచేయాలని నాయకుల ప్రతిన.

టీడీపీ సీనియర్ కార్యకర్తకు నివాళి అర్పించిన ఎమ్మెల్యే అమిలినేని, టీడీపీ నాయకులు

కళ్యాణదుర్గం, కదిలించే వార్త, అక్టోబర్ 25 :

అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మండలం కాపర్లవల్లి గ్రామానికి చెందిన కళ్యాణదుర్గం మాజీ జడ్పీటీసీ కొల్లావురప్ప చిన్నాన్న వన్నూరప్ప అనారోగ్యంతో స్వర్గస్థులయ్యారు..విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు స్థానిక మండల నాయకులతో కలసి గ్రామానికి వెళ్లి ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించి అనంతరం కుటుంబ సభ్యులను పరమార్శించి వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు..





44వ డివిజన్‌లో కూటమి ఎన్నికల ప్రచారం...









అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 25 :

అనంతపురము నగరపాలక సంస్థ ఎన్నికల ప్రచారం లో భాగంగా 44వ డివిజన్ లో జనసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ శ్రీ టీ.సీ.వరుణ్, మేయర్ అభ్యర్థి అజేష్ యాదవ్, టిడిపి నాయకులు శ్రీ అరుణ్ చౌదరి, జనసేన సీనియర్ నాయకులు కాయగూరల లక్ష్మీపతి విస్తృతంగా పర్యటించారు... ఇంటింటికీ వెళ్లి స్థానిక ప్రజలను కలుసుకుంటూ కూటమి మేయర్ అభ్యర్థి అజేష్ యాదవ్ కి మరియు 44వ డివిజన్ అభ్యర్థి శ్రీ పొదిలి బాబురావు కి మద్దతుగా ఓటు అభ్యర్థించారు... అనంత నగర అభివృద్ధే లక్ష్యం.. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం..! నగర అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, ప్రజల అవసరాలపై ప్రచారంలో ప్రస్తావిస్తూ ఓటర్లతో మమేకమయ్యారు. కూటమి అభ్యర్థుల ప్రచారంలో మహిళా నేతల భాగస్వామ్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది... ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి కూటమి నాయకులు, వీరమహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

9, 21వ వార్డుల్లో ఇంటింటి ఎన్నికల ప్రచారంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ సతీమణి త్రివేణి



















-ప్రజలతో మమేకమవుతూ.. ఎన్డీఏ అభ్యర్థులకు మద్దతుగా మంత్రి సతీమణి త్రివేణి ప్రచారం

-ప్రజల సమస్యలపై ఆరా తీస్తూ.. ఎన్డీఏ అభ్యర్థులకు మద్దతు కోరుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించిన త్రివేణి

-ప్రజలు తెలిపిన మౌలిక సదుపాయాల సమస్యలను మంత్రి, అధికారుల దృష్టికి తీసుకెళ్ల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ

-అభివృద్ధికి అండగా నిలవండి.. ఎన్డీఏ అభ్యర్థులను గెలిపించండి

-కమలం, సైకిల్ గుర్తులకు ఓటేసి ఎన్డీఏ అభ్యర్థులను గెలిపించండి

ధర్మవరం, కదిలించే వార్త, అక్టోబరు 25:--

ధర్మవరం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్యాశాఖ మంత్రి, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ గారి సతీమణి త్రివేణి ఆదివారం ఉదయం 9వ, 21వ వార్డుల్లో పర్యటించారు. బీజేపీ తరఫున పోటీ చేస్తున్న 9వ వార్డు అభ్యర్థి తులసి దాస్, 21వ వార్డు అభ్యర్థి దానరి అఖిలతో పాటు ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. అభ్యర్థులకు మద్దతు కోరడంతో పాటు స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

-ప్రజల సమస్యలపై ప్రత్యేకంగా ఆరా...

ఎన్నికల ప్రచారంలో భాగంగా త్రివేణి ఆయా వార్డుల ప్రజలతో మాట్లాడిన సమయంలో స్థానికంగా ఎదురవుతున్న మౌలిక సదుపాయాల సమస్యలను పలువురు ఆమె దృష్టికి తీసుకొచ్చారు. ప్రజలు తెలిపిన సమస్యలను ఆమె శ్రద్ధగా వింటూ, వాటి వివరాలను తెలుసుకున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను మంత్రి సత్యకుమార్ యాదవ్ గారి దృష్టికి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత త్వరగా పరిష్కారమయ్యేలా కృషి చేస్తామని త్రివేణి వారికి తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ, అవసరమైన చర్యలు తీసుకునేలా అధికారులతో మాట్లాడతామని భరోసా ఇచ్చారు.

-కమలం గుర్తుకు ఓటేసి ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించండి...

9వ వార్డు బీజేపీ అభ్యర్థి తులసి దాస్, 21వ వార్డు బీజేపీ అభ్యర్థి దానరి అఖిలలను కమలం గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయా వార్డుల ప్రజలను కోరారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను గుర్తించి, వార్డుల అభివృద్ధికి కృషి చేసే అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల అవసరాలను తెలుసుకుంటూ, స్థానిక సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయడం ఎంతో ముఖ్యమని ఆమె పేర్కొన్నారు. అదేవిధంగా ధర్మవరం మున్సిపల్ చైర్మన్ పదవికి ఎన్డీఏ కూటమి తరఫున పోటీ చేస్తున్న వరిశే సుధాకర్‌ను సైకిల్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని త్రివేణి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కౌన్సిలర్ అభ్యర్థులతో పాటు చైర్మన్ అభ్యర్థికి కూడా ప్రజలు తమ మద్దతు అందించాలని, ధర్మవరం పట్టణ అభివృద్ధికి ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. నిర్వహించిన ఈ ప్రచార కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అనంత నీ కబ్జాలు, అవినీతి లెక్కలు త్వరలోనే తెలుస్తాం





-ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే అనంతకు ఎమ్మెల్యే దగ్గుపాటి వార్నింగ్

-40, 41, 42, 43 డివిజన్లలో కూటమి అభ్యర్థుల రోడ్ షోకు అనూహ్య స్పందన

-డంపింగ్ యార్డ్ చెత్త తరలింపు పేరుతో రూ. 22 కోట్ల భారీ అవినీతికి పాల్పడ్డారు

-వీళ్లా మా గురించి విమర్శలు చేసేది..ఎమ్మెల్యే దగ్గుపాటి

-ఎమ్మెల్యే దగ్గుపాటి నన్ను సొంత తమ్ముడిలా చూసుకుంటున్నారు.. మేయర్ అభ్యర్థి అజేష్

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 25 :

భూకబ్జాలకు, అవినీతికి కేరాఫ్ అడ్రస్ అనంత వెంకటరామిరెడ్డి అని ఆ లెక్కలన్నీ త్వరలోనే తెలుస్తామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల వేళ నగరంలో కూటమి జోరు స్పష్టంగా కనిపిస్తోంది. ఆదివారం సాయంత్రం 40, 41, 42, 43 డివిజన్ల పరిధిలో ఎన్డీఏ మేయర్ అభ్యర్థి అజేష్ బాబుతో కలిసి అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ నిర్వహించిన ఎన్నికల రోడ్ షో ప్రచార కార్యక్రమంకి అనుహ్య స్పందన కనిపించింది. చల్లని సాయంత్రం వేళ జరిగిన ఈ రోడ్ షోకు నగర ప్రజలు, మహిళలు భారీగా తరలివచ్చి కూటమి అభ్యర్థులకు బ్రహ్మరథం పట్టారు. ఈ కార్యక్రమంలో 40వ డివిజన్ అభ్యర్థి కోనంకి స్నేహ, 41వ డివిజన అభ్యర్థి జ్యోతి, 42వ డివిజన్ అభ్యర్థి గోళ్ళ సుధాకర్ నాయుడు, 43వ డివిజన్ అభ్యర్థి పరిమి రాజారావులు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల ముఖ్య నాయకులు, నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే, వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి భూకబ్జాలు, దౌర్జన్యాలు, అవినీతి అక్రమాలపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కబ్జాలు, దౌర్జన్యాలు చేశామని కూటమి ప్రభుత్వంపై అబద్ధాలు చెప్తున్న అనంత ఏం చేశారన్నది లెక్కలతో సహా వివరించారు. ప్రభుత్వానికి చెందిన ఐటీఐ కాలేజీ ప్రాంగణ స్థలాన్ని కబ్జా చేసి అనంత వెంకటరామిరెడ్డి ఇల్లు కట్టుకున్నారని, త్వరలోనే ఆ స్థలాన్ని పూర్తి స్థాయిలో సర్వే చేయించి చట్టప్రకారం లెక్కలు తేలుస్తామని హెచ్చరించారు. రోటరీపురం వద్ద పేదలకు చెందాల్సిన 20 ఎకరాల డిసి ల్యాండ్ భూమిని అక్రమంగా తన సోదరులు, కుటుంబ సభ్యుల పేరు మీద రాయించుకున్నారని, దీనికి సంబంధించిన అన్ని సర్వే నెంబర్లు, వక్కా ఆధారాలు మా వద్ద ఉన్నాయని స్పష్టం చేశారు. నగరంలోని డంపింగ్ యార్డ్‌లో చెత్త తరలింపు, బయో మైనింగ్ పేరుతో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఏకంగా 22 కోట్ల రూపాయల భారీ అవినీతికి పాల్పడ్డారని, ఈ దోపిడీకి సంబంధించిన అన్ని ఆధారాలూ త్వరలోనే ప్రజల ముందుకు వస్తాయన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్ల స్వల్ప కాలంలోనే ఏకంగా రూ. 1400 కోట్లతో నగరంలో ఊహించని రీతిలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేసి చూపించామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అమలువుతున్న సూపర్ సిక్స్ పథకాలతో ప్రతి ఇంటికీ ఆర్థిక భరోసా కల్పించామని వివరించారు. వచ్చే నెల ఒకటో తేదీన పోలింగ్ బూత్‌లోకి వెళ్లే ఓటర్లకు వ్యతిరేక పార్టీల గుర్తులు ఏవీ కనపడకూడదని, కేవలం సైకిల్, కమలం, గాజుగ్లాసు గుర్తులు మాత్రమే కనపడాలన్నారు. 62 డివిజన్లతో పాటు మేయర్ స్థానాన్ని కైవసం చేసుకుని వచ్చే నెల మూడో తేదీన నగరంలో భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తామని ధీమా వ్యక్తం చేశారు.





-నన్ను తమ్ముడిలా చూసుకుంటున్నారు.. అజేష్ బాబు

ఈ రోడ్ షో కార్యక్రమంలో ఎన్డీఏ మేయర్ అభ్యర్థి అజేష్ బాబు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ నన్ను రాజకీయంగానే కాకుండా ఒక సొంత తమ్ముడిలా భావిస్తూ వెన్నుతట్టి ప్రోత్సహిస్తున్నారని భావోద్వేగంతో చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో చేపట్టబోయే ప్రణాళికలు, అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రజలకు కూలంకషంగా వివరించారు.

సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆశ్వయుజ పౌర్ణమి సందర్భంగా మహేశ్వర పూజ

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 25 :

సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో పౌర్ణమి సందర్భంగా అరుణాచలంలో సద్గురు చారిటబుల్ ట్రస్ట్ వారి సహకారంతో ఈరోజు మహేశ్వర పూజ జరిగినది దాదాపు 200 మంది సాధువులకు పూజ నిర్వహించి దక్షిణతో కూడిన అన్న ప్రసాదాన్ని అందించామని సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ తెలిపారు ఈ కార్యక్రమాన్ని కూరపాటి రమేష్ జ్ఞాపకార్థం వారి కుమారుడు ముంబయి లో స్థిరపడ్డ మహేష్ గారు ఆర్థిక సహాయంతో జరిగినది సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి పౌర్ణమికి మహేశ్వర పూజ అరుణాచలంలో నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా నవంబర్ 24వ తేదీ కార్తీక పౌర్ణమి నాడు అరుణాచలంలో జరిగే మహా జ్యోతి కార్యక్రమానికి సాయి ట్రస్ట్ తరఫున నెయ్యిని ఎన్నో సంవత్సరంలోగా అన్వాయితీగా అందిస్తున్నారు. ఆసక్తి కలిగిన వారు డాక్టర్ విజయ సాయికుమార్ ప్రెసిడెంట్ సాయి ట్రస్ట్ కు 750 రూపాయలు చెల్లించిన యెడల వారి పేరు ఒక కేజీ నెయ్యి సమర్పించబడుతుంది అని అధ్యక్ష విజయకుమార్ తెలియ చేశారు





5వ డివిజన్‌లో కూటమి అభ్యర్థుల

విజయమే లక్ష్యంగా ఇంటింటి ప్రచారం!





అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 25:

ఈరోజు అనంతపురం నగరంలోని 5వ డివిజన్‌లో కూటమి కార్పొరేటర్ అభ్యర్థి శ్రీమతి కల్పనా రాణి తో కలిసి జైపాల్ యాదవ్ టీమ్ ఇంటింటి ప్రచారం నిర్వహించింది. ఈ సందర్భంగా నగర మేయర్ అభ్యర్థి శ్రీ కోట్ల అజేష్ బాబు యాదవ్ కి, కార్పొరేటర్ అభ్యర్థి శ్రీమతి కల్పనా రాణి కి ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించడం జరిగింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో నగర అభివృద్ధికి అవసరమైన నిధులు, మౌలిక సదుపాయాలు సమకూర్చుకునేందుకు కూటమి పాలకవర్గం సమన్వయంతో పనిచేయడం ఎంతో ముఖ్యం. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని నగర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం కూటమి అభ్యర్థులకు మద్దతు తెలిపి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మన ఓటు -- మన నగర అభివృద్ధి.

వాల్మీకి జయంతి వేడుకలకు తరలిరండి

కళ్యాణదుర్గం, కదిలించే వార్త, అక్టోబర్ 25:



అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం పట్టణంలోని ప్రజావేదిక నందు రేపటి ఉదయం 08.30 గంటలకు మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరుగుతుంది కావున కళ్యాణదుర్గం ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు హాజరై కవరేజ్ చేయాలవలసినదిగా మనవి..

ఇట్లు

-ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు కార్యాలయం

ప్రజావేదిక కళ్యాణదుర్గం

ఎమ్మెల్యే అమిలినేని ని ఘనంగా సన్మానించిన బోరంపల్లి రైతులు..

-చాపిరి చెరువుకు కృష్ణా జలాలు తీసుకువచ్చిన రైతుల పక్షపాతి అమిలినేని







కళ్యాణదుర్గం మండలం, కదిలించే వార్త, అక్టోబర్ 25 :

అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మండలం బోరంపల్లి గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు, రైతులు పెద్ద ఎత్తున ప్రజావేదిక నందు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ని సన్మానించారు..చాపిరి చెరువుకు కృష్ణా నీళ్లు రావడం వలన తమ గ్రామంలోని భూగర్భ జలాలు పెరుగుతాయని తద్వారా రైతాంగం వ్యవసాయ సాగుకు మరింత అనుకూలంగా మారిందని వీటన్నిటికీ కారకులైన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు రైతుల కోసం చేస్తున్న ఈ సేవలు ఎన్నటికీ మరిచిపోమని సదా ఋణపడి ఉంటామని హర్షం వ్యక్తం చేశారు..

ప్రభాకర్ రెడ్డి మామ కి నివాళి అర్పించిన

ఎమ్మెల్యే అమిలినేని, మండల టీడీపీ నాయకులు



శెట్టూరు మండలం, కదిలించే వార్త, అక్టోబర్ 25 :

అనంతపురం జిల్లా శెట్టూరు మండలం అయ్యగార్లపల్లి టీడీపీ సీనియర్ నాయకుడు ప్రభాకర్ రెడ్డి మామ రామిరెడ్డి స్వర్గస్థులయ్యారన్న విషయం తెలుసుకుని కర్ణాటక రాష్ట్రం తిప్పారెడ్డిపల్లి గ్రామానికి వెళ్లి ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి నివాళి అర్పించిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, మండల టీడీపీ నాయకులు.అనంతరం కుటుంబ సభ్యులను పరమార్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు..

అనంతపురం నగరంలో జిల్లా ఎమ్మెల్యేల

సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

-స్థానిక సంస్థల ఎన్నికలు, రాజకీయ అంశాలపై చర్చించిన కూటమి నేతలు



అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 25 :

నగరంలోని మానినేని గ్రౌండ్‌లో జిల్లా ఇన్‌చార్జి మంత్రి టీజీ భరత్, మంత్రి పయ్యావుల కేశవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎమ్మెల్యేల సమావేశంలో అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు, జిల్లా టిడిపి అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు, ఎమ్మెల్యేలు బండారు శ్రావణి శ్రీ, అమిలినేని సురేంద్ర బాబు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్, జనసేన జిల్లా అధ్యక్షుడు, అహుడా చైర్మన్ టీసీ వరుణ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో రాజకీయ పరిస్థితులు, కూటమి ప్రభుత్వ లక్ష్యాలు, స్థానిక సంస్థల ఎన్నికపై చర్చించినట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

అనంతపురంలో జిల్లా ఎమ్మెల్యేల సమావేశంలో పాల్గొన్న జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు

-స్థానిక సంస్థల ఎన్నికలు, రాజకీయ అంశాలపై చర్చించిన కూటమి నేతలు







అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 25 :

అనంతపురం నగరంలోని మానినేని గ్రౌండ్‌లో జిల్లా ఇన్‌చార్జి మంత్రి టీజీ భరత్, మంత్రి పయ్యావుల కేశవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎమ్మెల్యేల సమావేశంలో అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ గారు, ఎమ్మెల్యేలు కాలువ శ్రీనివాసులు, దగ్గుపాటి ప్రసాద్ , బండారు శ్రావణి శ్రీ, అమిలినేని సురేంద్ర బాబు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్, జనసేన జిల్లా అధ్యక్షుడు, అహుడా చైర్మన్ టీసీ వరుణ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో రాజకీయ పరిస్థితులు, కూటమి ప్రభుత్వ లక్ష్యాలు, స్థానిక సంస్థల ఎన్నికపై చర్చించినట్లు పూల నాగరాజు తెలిపారు.

వినూత్న ప్రచారంతో ప్రజల్లోకి టిడిపి జిల్లా అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు గారు

-1 చాయ్ పే చర్చ.. క్రీడాకారులు, వాకర్స్‌తో ముఖాముఖి



కదిలించే వార్త, అక్టోబర్ 25 :

అనంతపురం నగరపాలక సంస్థ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు గారు వినూత్న రీతిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలతో నేరుగా మమేకమవుతూ, వారి అభిప్రాయాలను తెలుసుకుంటూ కూటమి అభ్యర్థుల విజయానికి మద్దతు కోరారు. హౌసింగ్ బోర్డులోని ధరణి కేఫ్ వద్ద కూటమి పార్టీల మేయర్ అభ్యర్థి కె. అజేష్ బాబు గారితో కలిసి 'చాయ్ పే చర్చ' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానికులతో ముచ్చటిస్తూ నగర అభివృద్ధి, కూటమి ప్రభుత్వ పాలనపై చర్చించారు. రానున్న నగరపాలక సంస్థ ఎన్నికల్లో మేయర్ అభ్యర్థి అజేష్ బాబు గారితో పాటు కూటమి పార్టీల కార్పొరేటర్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. అనంతరం అశోక్ నగర్‌లోని ఇండోర్ స్టేడియాన్ని సందర్శించి క్రీడాకారులతో మాట్లాడారు. క్రీడారంగానికి సంబంధించిన అంశాలను అడిగి తెలుసుకుని, వారి అభిప్రాయాలు, సూచనలను స్వీకరించారు. అలాగే వివేకానంద పార్కులో ఉదయం నడకకు వచ్చిన వాకర్స్‌తో ముచ్చటించి వారి స్పందనను తెలుసుకున్నారు. వివిధ వర్గాల ప్రజలతో నేరుగా మాట్లాడటం ద్వారా వారి అభిప్రాయాలను తెలుసుకుంటూ, ప్రజలకు చేరువయ్యేలా పూల నాగరాజు గారు చేపట్టిన ఈ వినూత్న ప్రచార కార్యక్రమం స్థానికంగా ప్రత్యేకతను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాపు రామచంద్ర రెడ్డి గారు, 34వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి సరిపూటి రమణ గారు, దూదేకుల ఫెడరేషన్ డైరెక్టర్ ఇమామ్ హుస్సేన్ గారు, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు. #narachandrababu #naralokesh #poolanagaraju #anathapuram #andhrapradesh

వినూత్న ప్రచారంతో ప్రజల్లోకి టిడిపి జిల్లా అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు





-చాయ్ పే చర్చ.. క్రీడాకారులు, వాకర్స్‌తో ముఖాముఖి

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 25 :

అనంతపురం నగరపాలక సంస్థ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు వినూత్న రీతిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలతో నేరుగా మమేకమవుతూ, వారి అభిప్రాయాలను తెలుసుకుంటూ కూటమి అభ్యర్థుల విజయానికి మద్దతు కోరారు. హౌసింగ్ బోర్డులోని ధరణి కేఫ్ వద్ద కూటమి పార్టీల మేయర్ అభ్యర్థి కె. అజేష్ బాబు తో కలిసి 'చాయ్ పే చర్చ' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానికులతో ముచ్చటిస్తూ నగర అభివృద్ధి, కూటమి ప్రభుత్వ పాలనపై చర్చించారు. రానున్న నగరపాలక సంస్థ ఎన్నికల్లో మేయర్ అభ్యర్థి అజేష్ బాబు తో పాటు కూటమి పార్టీల కార్పొరేటర్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. అనంతరం అశోక్ నగర్‌లోని ఇండోర్ స్టేడియాన్ని సందర్శించి క్రీడాకారులతో మాట్లాడారు. క్రీడారంగానికి సంబంధించిన అంశాలను అడిగి తెలుసుకుని, వారి అభిప్రాయాలు, సూచనలను స్వీకరించారు. అలాగే వివేకానంద పార్కులో ఉదయం నడకకు వచ్చిన వాకర్స్‌తో ముచ్చటించి వారి స్పందనను తెలుసుకున్నారు. వివిధ వర్గాల ప్రజలతో నేరుగా మాట్లాడటం ద్వారా వారి అభిప్రాయాలను తెలుసుకుంటూ, ప్రజలకు చేరువయ్యేలా పూల నాగరాజు గారు చేపట్టిన ఈ వినూత్న ప్రచార కార్యక్రమం స్థానికంగా ప్రత్యేకతను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాపు రామచంద్ర రెడ్డి, 34వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి సరిపూటి రమణ, దూదేకుల ఫెడరేషన్ డైరెక్టర్ ఇమామ్ హుస్సేన్, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

యువ క్రికెటర్లను తయారు చేయడమే లక్ష్యం







-అనంతలో ఆర్డిటి రూరల్ క్రికెట్ టాలెంట్ హంట్ రెండవ ఫేస్ కార్యక్రమం

-అనంతపురం, రాప్తాడు నియోజకవర్గ యువ క్రికెటర్లు హాజరు

-మచ్చా రామలింగారెడ్డి చైర్మన్, ఆర్.డీ.టి క్రికెట్ డెవలప్మెంట్ కమిటీ

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 25 :

యువ క్రికెటర్లను గుర్తించి ప్రోత్సహించడమే లక్ష్యంగా రాష్ట్రస్థాయి జాతీయ స్థాయి క్రికెటర్లను తయారు చేయాలన్న ఉద్దేశంతో అనంతపురం జిల్లాలోని 14 కేంద్రాలలో ఆర్డిటి నిర్వహించిన రూరల్ క్రికెట్ టాలెంట్ హంట్ లో రెండు వేల మంది పైగా యువ క్రికెటర్లు పాల్గొనడం జిల్లా క్రికెట్ చరిత్రలో ఇది ఒక రికార్డ్ అని భవిష్యత్తులో జిల్లాలో యువ క్రికెటర్లకు కొరత లేదని ఈ కార్యక్రమం నిరూపించిందని రాబోవు రోజుల్లో క్రికెట్లో రాణించి జిల్లా క్రీడాకారులు రాష్ట్రస్థాయి జాతీయస్థాయి రంజీ క్రీడాకారులు కావాలన్నదే ఆర్డిటి మంచో ఫెర్రర్ లక్ష్యం అని అందుకోసం జిల్లాలో ప్రతిభ ఉన్న యువ క్రికెటర్లను గుర్తించే కార్యక్రమాన్ని మంచో ఫెర్రర్ నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని జిల్లాలోని యువ యువ క్రీడాకారులు సమావేశమవడం ఆనందంగా ఉందని, క్రికెటర్లందరూ ఉపయోగించుకున్నారని ఇది ఒక మంచి శుభ పరిణామం అని మచ్చా రామలింగారెడ్డి చైర్మన్ ఆర్డిటి క్రికెట్ డెవలప్మెంట్ కమిటీ అన్నారు అనంతపురం నగరంలోని ఆర్డిటి క్రీడా గ్రామంలోని క్రీడా మైదానం నందు ఆర్డిటి ఆధ్వర్యంలో ఆదివారం ఆర్డిటి రూరల్ క్రికెట్ టాలెంట్ హంట్ రెండవ ఫేస్ ప్రారంభోత్సవం జరిగింది ఉదయం ప్రతిభాన్వేషణ ఎంపికలను నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా, ఆర్డిటి క్రికెట్ అభివృద్ధి కమిటీ చైర్మన్ మచ్చా రామలింగారెడ్డి, సెలెక్టర్లు ప్రదీప్, యోగానంద, విజయ్ రాజు, ప్రశాంత్ రెడ్డి , ఆర్డిటి గ్రాస్‌రూట్స్ కోఆర్డినేటర్ కె. ప్రవీణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మచ్చా రామలింగారెడ్డి యువ క్రికెటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి ఆర్డిటి ఈ నూతన చొరవ తీసుకుందని, ప్రతిభాన్వేషణ కోసం అనంతపురం నగరంలోని చుట్టుపక్క ప్రాంతాల్లో ఉన్నటువంటి మెరుగుపరచడానికి కోచింగ్ శిబిరాలకు పంపుతున్నామని తెలిపారు. అనంతపురం నుంచి ప్రతిభ ఉన్న ఎందరో క్రికెటర్లు ఆర్డిటి స్టేడియం ను ఉపయోగించుకొని రంజీ ట్రోఫీ ఆటగాళ్లు కాగలిగారని, టాలెంట్ హంట్ ఎంపికల ద్వారా ప్రతిభావంతులైన ఆటగాళ్లను గుర్తిస్తున్నామని, గ్రామీణ ప్రతిభావంతులైన ఆటగాళ్లకు సరైన క్రికెట్ సౌకర్యాలను వినియోగించుకునేలా చూడటానికి మాజీ భారత, ఆంధ్ర ఆటగాళ్లతో కలిసి చీజూ, రాష్ట్ర జట్ల శిబిరాల వంటి శిబిరాలను నిర్వహించాలనుకుంటున్నామని మచ్చా రామలింగారెడ్డి అన్నారు. గ్రామీణ ప్రతిభను ప్రోత్సహించి, వారికి మరింత శిక్షణ ఇవ్వడమే మంచో ఫెర్రర్ లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిటి క్రికెట్ కోచ్ లు రఫీ హరినాథ్ రెడ్డి , రాజశేఖర్ ఇనైతుల్లా, సాల్మ తదితరులు పాల్గొన్నారు

కొత్త ఐఫోన్ డ్యుయో కోసం.. 53 పాత ఐఫోన్లతో యాపిల్ స్టోర్‌కు!

-దాదాపు 20 ఏళ్లుగా ఐఫోన్లను సేకరిస్తున్న దుబాయ్ నివాసి మహమ్మద్ షాకా

-తన సేకరణను తీసుకురావాలని యాపిల్ సిబ్బంది నుంచి ప్రత్యేక ఆహ్వానం

-యాపిల్ నుంచి కొత్తగా వచ్చిన ఐఫోన్ డ్యుయోను కొనుగోలు

-దుబాయ్‌లో వరుసగా మూడో ఏడాది తొలి కస్టమర్‌గా నిలిచిన షాకా

కదిలించే వార్త, అక్టోబర్ 25 :

టెక్నాలజీ ప్రపంచంలో యాపిల్ ఉత్పత్తులకు ఉండే క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. కొత్త మోడల్ విడుదలైన ప్రతిసారీ అభిమానులు స్టోర్ల ముందు బారులు తీరుతారు. కానీ, దుబాయ్‌కు చెందిన ఓ వీరాభిమాని తన అభిమానాన్ని వినూత్నంగా ప్రదర్శించి అందరి దృష్టిని ఆకర్షించాడు. మహమ్మద్ షాకా అనే వ్యక్తి, యాపిల్ కొత్తగా విడుదల చేసిన ఫోల్డబుల్ ఫోన్ 'ఐఫోన్ డ్యుయో'ను కొనుగోలు చేసేందుకు ఏకంగా తన వద్ద ఉన్న 53 పాత ఐఫోన్లతో స్టోర్‌కు వచ్చి అందరినీ ఆశ్చర్యపరిచాడు. కరాచీకి చెందిన మహమ్మద్ షాకా, ప్రస్తుతం దుబాయ్‌లో నివాసం ఉంటున్నాడు. గత 20 ఏళ్లుగా ఐఫోన్లను సేకరించడం అతని అభిరుచి. మొట్టమొదటి తరం ఐఫోన్ నుంచి ఐఫోన్ 18 ప్రో మ్యాక్స్ వరకు దాదాపు అన్ని మోడళ్లు అతని సేకరణలో ఉన్నాయి. కొన్ని మోడళ్లలో విభిన్న రంగుల వేరియంట్లను కూడా అతను భద్రపరిచాడు. అతని అభిరుచి గురించి తెలుసుకున్న యాపిల్ సిబ్బంది, కొత్త ఫోన్ డెలివరీకి ఒకరోజు ముందు షాకాను సంప్రదించారు. స్టోర్‌కు వచ్చేటప్పుడు తన పాత ఐఫోన్లను కూడా తీసుకురావాలని ప్రత్యేకంగా కోరారు. దీంతో, షాకా తన సేకరణలోని 53 ఫోన్లతో స్టోర్‌కు వెళ్లి, రెండు కొత్త ఐఫోన్ డ్యుయో యూనిట్లను అందుకున్నాడు. ఈ సందర్భంగా షాకా మాట్లాడుతూ.. ఐఫోన్లను సేకరించడం తనకు ఒక హాబీ మాత్రమే కాదని, అదొక ప్రతిష్ఠ అని తెలిపారు. తన వద్ద ఇతర బ్రాండ్ల ఫోన్లు కొన్ని ఉన్నప్పటికీ, యాపిల్ ఉత్పత్తులపైనే ప్రధానంగా దృష్టి సారిస్తానని చెప్పారు. కెమెరా, బ్యాటరీ, టచ్‌స్క్రీన్, సాఫ్ట్‌వేర్‌లో తరం మారేకొద్దీ వస్తున్న మార్పులను గమనించడం తనకు ఎంతో ఆసక్తినిస్తుందని వివరించారు. గత మూడేళ్లుగా ఫోల్డబుల్ ఐఫోన్ గురించిన వార్తలను తాను అనుసరిస్తున్నానని, చివరకు ఆ ఫోన్‌ను



బుక్ చేసుకుని అందుకోవడం చాలా సంతోషంగా ఉందని షాకా పేర్కొన్నారు. దుబాయ్‌లో యాపిల్ కొత్త ఉత్పత్తుల లాంచ్‌లో వరుసగా మూడో ఏడాది తొలి కస్టమర్‌గా నిలవడం ద్వారా తాను 'హ్యాట్రిక్' సాధించానని ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కాలిఫోర్నియాలో జరిగే యాపిల్ లాంచ్ ఈవెంట్‌కు తనను ఆహ్వానించి, తన అభిమానాన్ని గుర్తించాలని ఆశిస్తున్నట్లు తెలిపారు.

తిరుమల అప్‌డేట్: శిలాతోరణం వరకు క్యూ లైన్లు.. సర్వదర్శనానికి ఎంత సమయం పడుతోందంటే..?

-తిరుమలలో మళ్లీ పెరిగిన భక్తుల రద్దీ

-సర్వదర్శనానికి సుమారు 18 గంటల సమయం

-నిన్న ఒక్కరోజే రూ. 3.57 కోట్ల హుండీ ఆదాయం

కదిలించే వార్త, అక్టోబర్ 25 :

తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనానికి భక్తులు భారీగా తరలివస్తున్నారు. వారాంతపు సెలవుల నేపథ్యంలో శనివారం నుంచి తిరుమల కొండపై భక్తుల రద్దీ గణనీయంగా పెరిగింది. ప్రస్తుతం టోకెన్లు లేని భక్తులకు స్వామివారి సర్వదర్శనం కోసం సుమారు 18 గంటల సమయం వడుతోందని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు వెల్లడించారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండటంతో వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని కంపార్ట్‌మెంట్లన్నీ నిండిపోయాయి. దీంతో క్యూ లైన్లు వెలుపల ఉన్న శిలాతోరణం వరకు విస్తరించాయి. వారాంతం కావడంతో భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. కాగా, నిన్న (శనివారం) ఒక్కరోజే 81,768 మంది భక్తులు స్వామివారిని దర్శించుకోగా, వీరిలో 34,018 మంది తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు సమర్పించిన కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ. 3.57 కోట్లుగా నమోదైనట్లు టీటీడీ పేర్కొంది.



యేసుప్రభు ఆశీర్వాదం పొందిన వైసీపీ మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్












అనంతపురం,
కదిలించే వార్త, అక్టోబర్ 25 :

అనంతపురం నగరపాలక సంస్థ ఎన్నికల నేపథ్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మేయర్ అభ్యర్థి సి. రమేష్ గౌడ్ ఆదివారం నగరంలోని సప్తగిరి సర్కిల్‌లోని చర్చిని సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. యేసుప్రభు కృపతో తమకు శక్తి, ధైర్యం లభిస్తున్నాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వైసీపీ మేయర్ అభ్యర్థి సి.రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. తనకు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని క్రైస్తవ సోదరులను కోరారు. అనంతపురం నగర అభివృద్ధి కోసం వైసీపీ ప్రభుత్వం అందించిన సేవలను గుర్తుచేస్తూ, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. యేసుప్రభు ఆశీర్వాదంతో ఎన్నికల్లో విజయం సాధించి, నగర ప్రజల అందరి సంక్షేమం కోసం పనిచేస్తానని రమేష్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. చర్చిలో ప్రార్థనలు, ఆశీర్వచనాలు అందుకున్న తర్వాత ఆయన పార్టీ కార్యకర్తలు, స్థానికులతో కలిసి ఎన్నికల ప్రచారం కొనసాగించారు.

ఆర్యవైశ్యుల అండతోనే అనంతపురం నగర అభివృద్ధి సాధ్యం

-ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే దగ్గుపాటి
-కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు టీజీ భరత్, సత్యకుమార్, కూటమి పార్టీల కీలక నాయకులు
-అజేష్ మేయర్ అయితే మోడీ చూపు అనంతపురం వైపు ఉంటుంది
-చెరువుకట్టను ట్యాంక్ బండ్ తరహాలో అభివృద్ధి చేస్తాం
-కూటమికి ఆర్యవైశ్యుల మద్దతు వన్ సైడ్ గా ఉంటుంది.. ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 25 :



అనంతపురం అభివృద్ధిలో ఆర్యవైశ్యుల పాత్ర చాలా ఉందని, వారి సహకారంతోనే నగరాభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పాతూరు అమ్మవారిశాలలో ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇన్చార్జి మంత్రి టీజీ భరత్, మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, మాజీ ఎమ్మెల్యేలు మధుసూదన్ గుప్తా, పార్థసారథి, బీజేపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి వంశీకృష్ణ, బిజెపి జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్, జనసేన జిల్లా అధ్యక్షుడు టీసీ వరుణ్, ఆర్యవైశ్య ఆహ్వాన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శబరి, ఆర్యవైశ్య సంఘం కమిటీ సభ్యులు, ప్రతినిధులు, కూటమి పార్టీల కీలక నాయకులు హాజరయ్యారు. సమావేశానికి వచ్చిన నాయకులకు ఆర్యవైశ్య ప్రముఖులు, వ్యాపార వర్గాలు ఘన స్వాగతం పలికారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో ఆర్యవైశ్య సంఘాల నాయకులు, వాసవీ క్లబ్ ప్రతినిధులు, కూటమి పార్టీలకు చెందిన తెలుగుదేశం, జనసేన, బీజేపీ ముఖ్య నేతలు, కార్యకర్తలు, పాతూరు పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ ఆర్యవైశ్యులపై ప్రశంసల జల్లు కురిపించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో తాను ఎమ్మెల్యేగా పోటీ చేసినప్పుడు ఆర్యవైశ్యులంతా ఏకతాటిపై నిలిచి కూటమికి వన్ సైడ్ గా ఓట్లు వేశారన్నారు. ఆర్యవైశ్యుల నివాస ప్రాంతాల్లో ఏకంగా 98 శాతం ఓట్లు కూటమికి పడ్డాయని, తనకు 23 వేల ఓట్ల భారీ మెజారిటీ రావడంలో ఆర్యవైశ్యుల పాత్ర అత్యంత కీలకమని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కృతజ్ఞతాపూర్వకంగా గుర్తుచేసుకున్నారు. ఆర్యవైశ్యులు మొదటి నుంచి కూటమి పార్టీల వెంటే నడుస్తున్నారని, ఇప్పుడు నగరంలో శరవేగంగా జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి మున్సిపల్ ఎన్నికల్లో కూడా ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం బలంగా ఉన్నాయని ఎమ్మెల్యే తెలిపారు. అనంతపురం నగరంలో ఎన్డీఏ మేయర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బీజేపీ అభ్యర్థి అజేష్ భారీ మెజారిటీతో గెలిస్తే, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చల్లని చూపు, ప్రత్యేక ఆశీస్సులు అనంతపురంపై ఉంటాయన్నారు. అలాగే కేంద్రంలో పట్టున్న మంత్రి సత్యకుమార్ యాదవ్ అండదండలు, సహకారం మనకు ఖచ్చితంగా ఉంటాయని, తద్వారా ఢిల్లీ నుండి నేరుగా భారీ నిధులు తెచ్చి నగరాన్ని అద్భుతంగా అభివృద్ధి చేసుకోవచ్చని వివరించారు. కూటమి మేయర్ అభ్యర్థి అజేష్ గెలిచిన వెంటనే నగరంలోని చెరువు కట్టను హైదరాబాద్ ట్యాంక్ బండ్ తరహాలో సర్వాంగ సుందరంగా మార్చి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. నగర పారిశ్రామిక, వ్యాపార రంగాల అభివృద్ధి కోసం అనంతపురానికి విమానాశ్రయం తీసుకురావాలన్న ప్రతిపాదనను ఇప్పటికే ప్రభుత్వం ముందు పెట్టామని, అది కూడా త్వరలోనే సాకారం కాబోతోందని వెల్లడించారు. పెరిగిన ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించేందుకు బైపాస్ రోడ్డుతో పాటు, దశాబ్దాల సమస్య అయిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీని కూడా తీసుకువస్తామన్నారు. భవిష్యత్తులో అనంతపురంలో 'డంపింగ్ యార్డ్' అనే మాటే లేకుండా చేసేందుకు 15 కోట్ల భారీ వ్యయంతో అత్యాధునిక 'ఫ్రెష్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్'ను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. గత ఐదేళ్ల వైసిపి పాలన అత్యంత అస్తవ్యస్తంగా సాగిందని, నగరంలో కనీసం ఎక్కడా కొత్త రోడ్లు, డ్రైనేజీలు గానీ వేయని దౌర్భాగ్య స్థితిని చూశామని ఎమ్మెల్యే అన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక ప్రస్తుతం అత్యంత సమర్థవంతమైన, పారదర్శకమైన పాలన జరుగుతోందని చెప్పారు. ఆర్యవైశ్యులంతా సంపూర్ణంగా సహకరించి మేయర్ అభ్యర్థితో పాటు నగరంలోని 62 స్థానాల్లోనూ కూటమి కార్పొరేటర్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేసి త్వరలోనే మున్సిపల్ కార్పొరేషన్ లో ప్రమాణస్వీకారం కూడా చేయబోతోందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ధీమా వ్యక్తం చేశారు.






అనంతపురం నగరానికి ఎయిర్‌పోర్ట్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, బైపాస్ రింగ్ రోడ్డు తీసుకొస్తాం

-ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్
-మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 1,4 డివిజన్లలో పర్యటన
-ప్రచారంలో పాల్గొన్న ఎన్డీఏ మేయర్ అభ్యర్థి అజేష్ సతీమణి, 1వ డివిజన్ అభ్యర్థి జోగి రాజేంద్ర, 4వ డివిజన్ అభ్యర్థి దాసరి కమల
-కూటమి అభ్యర్థులకు ప్రజల నుంచి విశేష స్పందన
-మేయర్ తో పాటు 62 డివిజన్లలో గెలుస్తాం.. ఎమ్మెల్యే దగ్గుపాటి






అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 25 :

అనంతపురం నగరానికి ఎయిర్‌పోర్ట్, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, బైపాస్ రింగ్ రోడ్డు తీసుకొస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 1, 4వ డివిజన్లలో కూటమి అభ్యర్థుల తరఫున ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే ప్రచారానికి ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది. ఈ ప్రచార కార్యక్రమంలో 1వ డివిజన్ కూటమి కార్పొరేటర్ అభ్యర్థి జోగి రాజేంద్ర, 4వ డివిజన్ అభ్యర్థి దాసరి కమల, మేయర్ అభ్యర్థి అజేష్ సతీమణి స్నేహలతతో పాటు కూటమికి చెందిన తెలుగుదేశం, జనసేన, బీజేపీ ముఖ్య నాయకులు, స్థానిక కాలనీల ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. 1వ డివిజన్ పరిధిలోని ఎర్రనేల కొట్టాల కాలనీల్లో కూటమి కార్పొరేటర్ అభ్యర్థుల విజయార్థం ఇంటింటికీ తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ నగర భవిష్యత్తును మార్చేలా కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అందులో భాగంగానే అనంతపురం నగరానికి అంతర్జాతీయ స్థాయి రవాణా సౌకర్యాన్ని కల్పించేలా ఎయిర్‌పోర్ట్, నగర ప్రజల దశాబ్దాల కలను తీర్చే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, మరియు ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత చెక్ పెట్టేలా బైపాస్ రింగ్ రోడ్డు ప్రాజెక్టులను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొస్తున్నామని ప్రకటించారు. రాబోయే రెండేళ్ల కాలంలో ఏకంగా 1400 కోట్ల రూపాయల భారీ నిధులతో నగరంలో ఊహించని రీతిలో అభివృద్ధి, సంక్షేమ వధకాలను ప్రజల ముంగిటకు అందిస్తామని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ల నేతృత్వంలో రాష్ట్రానికి కేవలం రెండేళ్ల కాలంలోనే 25 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయని, వీటి ద్వారా రాబోయే రోజుల్లో 20 లక్షల మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఎమ్మెల్యే వివరించారు. 'రైజింగ్ రాయలసీమ' పేరిట వెనుకబడిన ఈ ప్రాంత సమగ్ర అభివృద్ధికి లక్ష కోట్ల రూపాయలను తీసుకువచ్చామని, అలాగే ఈ ప్రాంతాన్ని అంతర్జాతీయ స్థాయి ఉద్యానవన కేంద్రంగా తీర్చిదిద్దేందుకు 'గ్లోబల్ హార్టికల్చర్ హబ్' పేరిట మరో లక్ష కోట్ల రూపాయలను కేటాయించారని వెల్లడించారు. పుట్టపర్తికి విమానాల తయారీకి సంబంధించిన భారీ పరిశ్రమ ఇప్పటికే వచ్చిందని, ఇది మన యువత భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం నిరుపేదలకు, అన్ని వర్గాల వారికి కొండంత అండగా నిలిచిందని ఎమ్మెల్యే ఉద్ఘాటించారు. రాష్ట్రవ్యాప్తంగా చదువుకుంటున్న 64 లక్షల మంది పాఠశాల విద్యార్థుల తల్లుల ఖాతాల్లో 'తల్లికి వందనం' ద్వారా ఏటా రూ. 15,000 అందిస్తూ చదువుకు భరోసా కల్పిస్తున్నామన్నారు. దేశంలో మరే రాష్ట్రంలోనూ లేని విధంగా వృద్ధులు, దివ్యాంగులకు ఒకటో తేదీనే ఇంటి వద్దకే వెళ్లి రికార్డు స్థాయి పింఛన్లను అందజేస్తున్నామని చెప్పారు. నిరుద్యోగుల కల అయిన 'మెగా డీఎస్సీ' ద్వారా ఒకేసారి 16,000కు పైగా ఉపాధ్యాయ పోస్టుల భర్తీ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా చేపట్టామన్నారు. పేదల ఆకలి తీర్చేందుకు నగరవ్యాప్తంగా 25 అన్న క్యాంటీన్లను విజయవంతంగా నడుపుతూ కేవలం రూ. 5లకే నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నామని, చేనేత కార్మికులకు, రైతులకు మరియు అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాల ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని వివరించారు. అనంతపురం నగరంలో ఇకపై డంపింగ్ యార్డ్ అనే మాటే లేకుండా చేస్తున్నామన్నారు. ఇందుకోసం ఇప్పటికే నగరంలో అత్యాధునిక 'ఫ్రెష్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్'ను తీసుకువచ్చి వ్యర్థాల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతున్నామన్నారు. ప్రస్తుతం కేంద్రంలో నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నాయని, ఈ క్రమంలో అనంతపురం నగరం కూడా డబుల్ ఇంజన్ వేగంతో అభివృద్ధి చెందాలంటే ఇక్కడ కూడా బీజేపీకి చెందిన మేయర్ అభ్యర్థి అజేష్ కచ్చితంగా గెలవాల్సిన అవసరం ఉందన్నారు. మేయర్ తో పాటు నగరంలోని మొత్తం 62 డివిజన్లలోనూ కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో క్లీన్ స్వీప్ చేయించి, నగర ప్రగతికి ఓటర్లంతా సహకరించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్, టిడిపి నాయకులు చంద్రమౌళి, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నగరం అభివృద్ధి చెందాలంటే.. వైసీపీకి ఓటు వేయండి













-వైసీపీ మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 25 :

అనంతపురం నగరపాలక సంస్థ ఎన్నికల నేపథ్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. నగర అభివృద్ధికి వైసీపీని అధికారంలోకి తీసుకురావాలని పార్టీ నాయకత్వం ఓటర్లను కోరుతోంది.ఎవైసీపీ మేయర్ అభ్యర్థి ని. రమేష్ గౌడ్, కార్పొరేటర్ అభ్యర్థులకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి ప్రజలను అభ్యర్థించారు. 24 డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి బండారి గీతాంజలి, 25వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి సాకే చంద్రలేఖ డివిజన్లలో వారు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్ పేరు పక్కన ఉన్న ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అనంత వెంకట్రామిరెడ్డి ఓటర్లను కోరారు. అనంతపురం నగరాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లడమే వైసీపీ లక్ష్యమని, దీనికి ప్రజల సహకారం అవసరమని ఆయన తెలిపారు. ప్రచారంలో భాగంగా మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్ మైనార్టీ నాయకులతో కలిసి పలు ప్రాంతాల్లో బహిరంగ సమావేశాలు, మద్దతు కోరికలు నిర్వహించారు. అన్ని వర్గాల ప్రజలు కలిసి నగర అభివృద్ధి కోసం ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. వైసీపీ విజయానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని అనంత వెంకట్రామిరెడ్డి పార్టీ శ్రేణులకు సూచించారు. మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్‌తో పాటు, ప్రతి డివిజన్‌లో కార్పొరేటర్ అభ్యర్థుల గెలుపు కోసం పూర్తి స్థాయి ప్రచారం చేయాలని ఆయన కోరారు.

అనంతపురానికి కాపలాదారులుగా ఉంటాం

- రెండున్నరేళ్లుగా అనంతలో అరాచకాలు
- ఎక్కడ చూసినా కబ్జాలు, దౌర్జన్యాలు, డబుల్ రిజిస్ట్రేషన్లు
- అనంతపురం ప్రజలారా ఆలోచించి ఓటు వేయండి
- మతసామరస్యానికి ప్రతీకైన అనంతలో చిచ్చుపెట్టేలా బీజేపీ ప్రయత్నాలు
- ఆడబిడ్డ నిధి, 50 ఏళ్లకే పింఛన్ హామీలు ఏమయ్యాయి?
- ఉద్యోగులకు పీఆర్సీ ఎందుకు ప్రకటించలేదు?
- మేం 27 వేల మందికి పట్టాలిస్తే రెండున్నరేళ్లుగా నిర్మాణాలు పూర్తి చేయలేదు
- కూటమి అభ్యర్థులకు వ్యతిరేకంగా ఓటు వేసి గుణపాఠం చెప్పండి
- ఎన్నికల ప్రచారంలో వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి
- మేయర్ అభ్యర్థి రమేష్‌గౌడ్, వైసీపీ కార్పొరేటర్ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 25 :











"ప్రశాంతంగా ఉండే అనంతపురం నగరంలో రెండున్నరేళ్లుగా అరాచక పాలన సాగుతోంది. ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండాపోయింది. ఎక్కడ చూసినా భూకబ్జాలు, దాడులు, దౌర్జన్యాలు, డబుల్ రిజిస్ట్రేషన్లు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేదు. ప్రజలంతా ఆలోచించి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మేయర్ అభ్యర్థి రమేష్‌గౌడ్‌తో పాటు వైసీపీ కార్పొరేటర్ అభ్యర్థులను గెలిపించండి. ఈ అనంతపురానికి మేమంతా కాపలాదారులుగా ఉంటాం" అని వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ సమన్వయకర్త అనంత వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం నగరంలోని 11, 9, 14, 2, 30, 31, 24, 25 డివిజన్లలలో మేయర్ అభ్యర్థి రమేష్‌గౌడ్‌తో కలిసి ఆయా డివిజన్ల కార్పొరేటర్ అభ్యర్థులు నసీమా, రాధ, సుజాత, శిక్షావలి, వెన్నం శివరామిరెడ్డి, నాగార్జునరెడ్డి, బండారు గీతాంజలి, సాకే చంద్రలేఖ తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి వైఎస్ఆర్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో బీజేపీ, టీడీపీ, జనసేన కూటమిగా ఏర్పడి ప్రజలకు అనేక హామీలు ఇచ్చారన్నారు. రెండున్నరేళ్లు దాటినా అమలుకు నోచుకోలేదని తెలిపారు. వైఎస్ జగన్ కంటే ఎక్కువగా సంక్షేమ పథకాలు అందిస్తామని చెప్పి ఉన్న పథకాలను కూడా లేకుండా చేశారన్నారు. ఆడబిడ్డ నిధి కింద 18 ఏళ్లు దాటిన ప్రతి మహిళకు నెలకు రూ.1500 ఇస్తామని మోసం చేశారన్నారు. నిరుద్యోగ భృతి పత్తా లేకుండాపోయిందని తెలిపారు. రెండున్నరేళ్లలో ఒక్క కొత్త పింఛన్ కూడా ఇవ్వలేదని అన్నారు. ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు 50 ఏళ్లకే పింఛన్ ఇస్తామని మోసం చేశారని తెలిపారు. వైసీపీ హయాంలో అనంతపురంలో 27 వేల మందికి ఇంటి పట్టాలు అందించి ఇళ్ల నిర్మాణాలు చేపడితే రెండున్నరేళ్లయినా వాటిని పూర్తి చేయలేకపోయారని దుయ్యబట్టారు. రెండున్నరేళ్లుగా ప్రజల వైపు చూడని కూటమి నాయకులు ఈ రోజు ఎన్నికలు వస్తున్నాయని కల్లిబొల్లి హామీలు ఇస్తున్నారని విమర్శించారు. తాము అధికారంలో ఉండగా అనంతపురం నగరానికి అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ తెస్తామని హామీ ఇచ్చినా అమలు చేయలేకపోయినట్లు తెలిపారు. కానీ ఐదేళ్లలో నగరాన్ని అభివృద్ధి బాటలో నడిపించామని, చిన్న చిన్న సందుల్లోనూ రోడ్లు వేయించిన విషయాన్ని గుర్తు చేశారు. అనంతపురంలో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ సాధ్యపడదని సాక్షాత్తూ ఆ పార్టీ ఎంపీ అంబికా లక్ష్మీనారాయణే చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. అనంతపురం అంటేనే మతసామరస్యానికి ప్రతీక అని.. ఇలాంటి చోట కుల, మత రాజకీయాలు చేయడానికి బీజేపీ ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వంలో ఉద్యోగులు కూడా మోసపోయారన్నారు. పీఆర్సీ, ఐఆర్ ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. గతంలో వైఎస్ జగన్ సీఎంగా ఉన్న సమయంలో 23 శాతం ఐఆర్ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. కూటమి పాలనలో ఐదు డీఏలు పెండింగ్‌లో పెట్టారని, స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయన్న కారణంతో ఇటీవల రెండు డీఏలు మాత్రమే ఇచ్చారన్నారు. కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేస్తే ఉద్యోగుల డిమాండ్ల సాధనకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని భరోసా ఇచ్చారు. అనంతపురం జిల్లా కేంద్రంలో ఎంతో మంది ప్రజాప్రతినిధులుగా ఎన్నికయ్యారని, కానీ ఎన్నడూ లేని విధంగా రెండున్నరేళ్లలో దోపిడీ, భూకబ్జాలు, డబుల్ రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయన్నారు. ఒక ప్రొఫెసర్ చనిపోతే వారి ఆస్తులు లాగేసుకున్న వాళ్లు ఈ రోజు కార్పొరేటర్ అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారని, అలాంటి వారిని ఓడించాలని కోరారు. మేయర్ అభ్యర్థి రమేష్‌గౌడ్‌తో పాటు వైసీపీ కార్పొరేటర్ అభ్యర్థులను గెలిపిస్తే అనంతపురం నగరానికి కాపలాదారులుగా ఉంటామని భరోసా ఇచ్చారు.













Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (DE)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sal Nagar. Anantapur. ANANTAPUR (DE).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710